# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ బుధవారం, 02 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 341 పేజీలు 08 వెల : 6/-




## రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేస్తాం

- గోల్కొండ కోటపై కాషాయ జెండాను ఎగురవేస్తాం
- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం
- రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాంచందర్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలో బీజేపీ ని అధికారంలోకి తీసుకురావడమే కాకుండా గో ల్కొండ కోటపై కాషాయ జెండాను ఎగరేయడమే మన ఏకైక లక్ష్యమని ఆ పార్టీ నూతన అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు స్పష్టం చేశారు. పార్టీ కోసం ఐక్యంగా పని చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. బిజెపి అనేది క్యాడర్ బేస్డ్ పార్టీ, మాస్ బేస్డ్ పార్టీ, ఐడియాలాజికల్ బేస్ పార్టీ అని స్పష్టం చేశారు. పంచాయత్ నుంచి పార్లమెంట్ వరకు బిజెపి జెండా ఎగరాలని కోరారు. రాష్ట్ర బిజెపి రథసారథిగా ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు పార్టీ కేంద్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కేంద్రమంత్రి శోభా కరండ్లాజే ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. రంగారెడ్డి జిల్లాలోని మన్నెగూడలోన ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన అధ్యక్ష ఎన్నిక కార్యక్రమానికి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సం జయ్, ఎంపిలు డికె అరుణ, ఈటల రాజేందర్, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. అధ్యక్ష పదవికి రామచంద్రరావు నామినేషన్ ఒకటే రావడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి ప్రస్తుత అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చేతుల మీదుగా శోభాకరండ్లాజే అందజేశారు. అనంతరం కిషన్‌రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామచంద్రరావుకు పార్టీ నుంచి జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తొలిసారిగా కార్యకర్తలను ఉద్దేశించి రామచంద్రరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలవడం ద్వారా వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వద్దామని అన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, ఇందుకు అనుగుణంగానే కింది స్థాయి వరకు ప్రతి ఒక్కరు కష్టించి పని చేయాలని పిలుపునిచ్చారు. తనను సౌమ్యుడిగా భావించవద్దని, విద్యార్థి ఉద్యమాల నుంచి నేటి వరకు పోరాట పటిమతో ముందుకెళ్లానని, 14 సార్లు అరెస్టు అయి జైలుకు వెళ్లి వచ్చానని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాటంలో తాను ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన హెచ్చరించారు.

మిగతా 8లో..

# కేసీఆర్ నిర్ణయాలే తెలంగాణకు మరణశాసనం

**బనకచర్లకు ఇంకా బ్రేకులు పడలేదు**

**మళ్లీ తెరమీదకొస్తుంది : ప్రజాభవన్ పీపీటీలో సీఎం రేవంత్‌రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

మాజీ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే తెలంగాణకు మరణ శాసనాలు అయ్యాయని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నీళ్లే మన ప్రధాన ఎజెండా అని, ఇప్పుడు కూడా మన నీటి హక్కులను కాపాడడమే మా పోరాటమని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పదంగా మారిన బనకచర్ల ప్రాజెక్టుపై మంగళవారం ప్రజాభవన్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనికి సీఎంతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, గడ్డం వివేక్, పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు అర్కా వేణుగోపాల్‌రావు, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, సలహాదారు ఆదిత్యనాద్ దాస్ పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.7 వేల కోట్ల కరెంటు బిల్లులు వచ్చాయని సీఎం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ పునరుజ్జీవం కోసం పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారనీ, అందుకే నీళ్ల సెంటిమెంట్‌ను మళ్లీ వాడుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పునరుజ్జీవం కోసం ఏపీ సీఎంను, తెలంగాణ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ బద్నాం చేస్తున్నదని నిరసన తెలిపారు. గోదావరి నీటిని రాయలసీమకు తరలించేందుకు కేసీఆర్ కుట్ర చేశారని ఆరోపించారు. ఇందులో భాగంగానే రోజా ఇంటికెళ్లి రాగి సంకటి, చేపల పులుసు తిని రాయలసీమను రత్నాల సీమ చేస్తానని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. మాకు రాగి సంకటి, చేపలు పులుసు వద్దనీ, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని తేల్చి చెప్పారు. ఈ ప్రాజెక్టుకు అనుమతుల తిరస్కరణ తాత్కాలికమేననీ, పున:పరిశీలన తర్వాతైనా మళ్లీ తెరమీదకు వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలోని ప్రధాని మోడీ సర్కార్ మనుగడ చంద్రబాబు మీద ఆధారపడి ఉందనీ, చంద్రబాబు మనుగడ గోదావరి జలాలపై ఆధారపడి ఉందని అన్నారు. 11 ఏండ్లుగా తెలంగాణను కేంద్రంలోని బీజేపీ నిర్లక్ష్యం చేస్తోందనీ, రాష్ట్రానికి అన్యాయం చేస్తోన్న బీజేపీపై పోరాటం ఉధృతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ తెచ్చిన బీఆర్ఎస్‌ను బతికించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని వివరించారు. రాష్ట్ర హక్కులను కాలరాసేందుకే బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చామా ? అని ప్రశ్నించారు. ఏపీ నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులు, వాళ్ల రాష్ట్రం కోసం ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారనీ, తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు మాత్రం రాష్ట్రం కోసం ఏమీ చేయడం లేదని అన్నారు. నీటి కేటాయింపులపై కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

మిగతా 8లో..

# ప్రభుత్వ తక్షణ సాయం రూ.లక్ష..

- క్షతగాత్రులకు రూ.50 వేలు
- మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం యాజమాన్యమే ఇవ్వాలి
- 'సిగాచి' ప్రమాదస్థలాన్ని సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి
- గాయపడినవారికి పరామర్శ



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

'సిగాచి' దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు కంపెనీ యాజమాన్యం నష్టపరిహారంగా రూ.కోటి చెల్లించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి చెప్పారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని సిగాచి కెమికల్స్ పరిశ్రమను మంగళవారం నాడాయన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ్మ, వివేక్ వెంకటస్వామితో కలిసి సందర్శించారు. అధికారుల్ని అడిగి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్ని పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు తక్షణ సాయంగా రూ.లక్ష, క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున ప్రభుత్వం తరఫున ఇవ్వాలని అధికారుల్ని ఆదేశించారు. అనంతరం అక్కడే ఫైర్, డిజాస్టర్, పరిశ్రమల శాఖ, హైడ్రా, పోలీస్, రెవెన్యూ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఊహాజనితంగా ఆలోచించడం తగదనీ, నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి వాస్తవాలు వెలుగులోకి తెచ్చి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దుర్ఘటనను మానవతా కోణంలో చూడాలన్నారు. ఈ సందర్భంగా సిగాచి పరిశ్రమ యాజమాన్యంపై సీఎం సీరియస్ అయ్యారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా సిగాచి యాజమాన్యం ఘటనా స్థలానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. వారి తరఫున బాధితులకు ఏం భరోసా ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్య నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. ఎక్స్‌గ్రేషియా విషయంలో మానవతా దృక్పథంతో ఉండాలని యాజమాన్యానికి సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గాని, తెలంగాణలో గాని ఇంత వరకు ఇంత మంది ప్రాణాలను బలిగొన్న సంఘటన జరగలేదన్నారు. అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో సహాయ చర్యల్ని చేపడుతున్నాయని చెప్పారు. దుర్ఘటనలో బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వాళ్లు ఉన్నట్టు ప్రాథమిక సమాచారం అందిందని తెలిపారు. ఇప్పటి వరకు 36 మంది మరణించారనీ, మరికొందరి ఆచూకీ తెలియాల్సి ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రమాద సమయంలో కంపెనీలో 143 మంది పనిచేస్తున్నారని, వారిలో 58 మంది క్షేమంగా ఉన్నట్టు అధికారుల వద్ద సమాచారముందని చెప్పారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కంపెనీ యాజ మాన్యాన్ని ప్రభుత్వ పరంగా ఆదేశించినట్టు తెలిపారు. ఆ మేరకు పరిశ్రమ యాజమాన్యంతో మంత్రులు మాట్లాడి నష్టపరిహారం అందేలా చూస్తారన్నారు. తీవ్ర గాయాలపాలై, పని చేసుకోలేనిస్థితిలో ఉన్న వాళ్లకు రూ.10 లక్షలు, కొంత కాలం తర్వాత పని చేసుకోగలిగిన వాళ్లకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ పరిహారాన్ని పరిశ్రమ యాజ మాన్యం, ప్రభుత్వం కలిసి అందచేస్తాయని వివరించారు. గాయపడినవారికి మెరుగైన వైద్యం అందిస్తామనీ, అందుకయ్యే ఖర్చుల్ని ప్రభుత్వం, కంపెనీ చూసుకుంటా యని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరి నిర్లక్ష్యం ఉన్నదో విచారణ జరిపి చర్యలుతీసుకుంటామన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానంతో కొన్ని సూచనలు, మార్గదర్శకాలకు ఇచ్చేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

మిగతా 8లో..

# 36కు చేరిన మృతుల సంఖ్య



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

పాశమైలారంలో రియాక్టర్ పేలిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఒక అంచనా ప్రకారం మృతుల సంఖ్య 50 ఉండొచ్చని అంటున్నారు. మంగళవారం సాయంత్రం వరకు అధికారికంగా ప్రకటించిన మృతుల సంఖ్య 39గా ఉంది. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింతగా పెరిగి దేశ చరిత్రలోనే అత్యంత విషాదకర ఘటనల్లో ఇది కూడా ఒకటిగా నిలిచే అవకాశముంది. ప్రమాదం జరిగిన సమయంలో 143 మంది కార్మికులు కంపెనీలో ఉన్నారు. ఇప్పటి వరకు 39 మంది చనిపోయినట్టుగా తెలియగా, ప్రమాదం నుంచి 58 మంది బయటపడ్డారు. 11 మంది ఆచూకీ ఇంకా లభించలేదు. ఆసుపత్రుల్లో 35 మంది చికిత్స పొందుతున్నారు. సోమవారం ఉదయం ప్రమాదం జరిగిన దగ్గర నుంచి నిరంతరాయంగా శిథిలాలను తొలగిస్తున్నారు. సాయం త్రం వర్షంలోనూ భారీ క్రేన్లు, జెసిబిలు పనిచేశాయి. నాలుగంతస్తుల భవనం కుప్పకూలింది. మట్టిదిబ్బలుగా ఆ ప్రాంతం కనపడుతోంది. అటు కంపెనీ వద్ద, ఇటు ఆస్పత్రుల వద్ద బాధిత కుటుంబ సభ్యులు తమ వారి కోసం తిరుగుతున్నారు. ఎవరిని కదిలించినా.. కట్టలు తె గిన కన్నీటి సంద్రమే%! ఇదిలా ఉంటే పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రి మార్చురీ వద్ద గుట్టలుగా మృతదేహాలున్నాయి. ఏ మృతదేహం ఎవరిదో తెలియక కార్మికుల కుటుంబాలు ఎదురుచూపులు చూస్తున్నాయి. డిఎన్ఎ రిపోర్టు వచ్చిన తర్వాత బంధువులకు ఆయా మృతదేహాలను అధికారులు అప్పగిస్తున్నారు. పటాన్ చెరు ధృవ ఆస్పత్రి వద్ద మంత్రి రాజనర్సింహ మాట్లాడారు. ఇక్కడ చికిత్స పొందుతున్న 9 మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉం దని అన్నారు. హైదరాబాద్‌లోని ప్రణాం, అర్చన, పనేషియా ఆస్పత్రుల్లోనూ మరికొందరు క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. రాత్రి వరకు రెస్క్యూ ఆపరే షన్ కొనసాగుతుందని అన్నారు. తమకు అందిన అధికారిక లెక్కల ప్రకారం ఇంకా 9 మంది ఆచూకీ లభించలేదని, బాధిత కుటుంబాలకు భోజనం, వసతి సౌకర్యాల ను కల్పించామని తెలిపారు. ఇదిలా ఉంటే, మృతుల, బా ధిత కుటుంబాలకు తక్షణ సాయాన్ని అందజేస్తున్నారు. పోస్టుమార్టం పూర్తయిన 11 కుటుంబాలకు రూ.లక్షచొప్పున ఆర్థిక సాయాన్ని కలెక్టర్ ప్రావీణ్య అందజేశారు.

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
02-07-2025


## పోతంగల్ కలాన్ గ్రామంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్ పర్యటన..



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో జిల్లా లోకల్ బాడీ అదనపు కలెక్టర్ చందర్ నాయక్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ పర్యటనలో భాగంగా, గ్రామంలో చేపట్టిన ప్లాంటేషన్ పనులను పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే, సోక్ పిట్‌ల నిర్మాణం ప్రారంభమైందని చెప్పారు. గ్రామంలోని సబ్ సెంటర్‌ను పరిశీలించడమే కాకుండా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్క్ ఔట్ వేసినట్లు పేర్కొన్నారు.అంతేకాకుండా, అదనపు కలెక్టర్ అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి, అక్కడి కార్యకలాపాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును, యూనిఫాం స్టిచింగ్ ప్రక్రియను కూడా ఆయన పర్యవేక్షించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీఓ లక్ష్మీ నారాయణ, ఏపీఓ మధు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి గ్రామస్తులు "మహాదేవుని గుట్ట" యాజమాన్యంపై తహసీల్దార్ రేణుక చౌహాన్ వినతి పత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలములోని జువ్వాడి గ్రామస్తులు తమ గ్రామ సమీపంలోని "మహాదేవుని గుట్ట"ను అధికారికంగా జువ్వాడి గ్రామానికి చెందినదిగా ప్రకటించాలని జువ్వాడి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై వారు గాంధారి మండల తహసీల్దార్ రేణుక చౌహాన్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.గ్రామస్తుల కథనం ప్రకారం..ఈ గుట్ట యాజమాన్యంపై కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ వివాదాన్ని పరిష్కరించి, గుట్ట జువ్వాడి గ్రామానికే చెందుతుందని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని వారు రెవెన్యూ అధికారులను కోరారు. శాశ్వత పరిష్కారం కోసం వారు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని వారు తెలిపారు.ఈ సమస్యపై గ్రామస్తులు స్థానిక గాంధారి సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్.ఐ) ఆంజనేయులుకు కూడా వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జువ్వడి శ్రీకాంత్, శ్యామ్, సాయమల్లు, సంగయ్య, భూమేష్, సంతోష్, సాయిలు, పోషయ్య, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## చిన్నపిల్లలకు కంటి వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని మతు సంగం,పెరుమాళ్ల తాండ లో మంగళవారం రోజు అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్, డాక్టర్ గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..130 మంది చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. కంటి సమస్యలున్న పిల్లలకు హైదరాబాద్ సిఫారసు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఏఎన్ఎం జయసుధ, ఫార్మాసిస్ట్ ఎల్లేశం, అంగన్వాడి టీచర్, పాల్గొన్నారు

## బీర్కూర్ మండల పద్మశాలి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల పద్మశాలి అధ్యక్షుడిగా వంగరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సిరిగాదా లక్ష్మి నర్సింలు ఆదేశాలతో మంగళవారం నాడు మండల సమావేశం ఏర్పాటు చేశారు. బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, గంట్యాల బాలకృష్ణ, గూడ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు రాజు, మండల అధ్యక్షుడు దికొండ రమేష్ ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలం అన్నారు. తామంతా ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరు బేషజాలకు పోకుండా కలిసికట్టుగా పరస్పర సహకారంతో ముందుకు వెళితే మరింత అభివృద్ధి సాధించొచ్చు అని తెలిపారు. ఎన్నికైన సభ్యులకు జిల్లా కమిటీ సభ్యులు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్కూరు మండలంలోని అన్ని గ్రామాల పద్మశాలి సంఘం ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల కొరకు సకల సౌకర్యాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి విద్యార్థుల కొరకు అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం చెర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదిని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరిశీలించి, సబ్జెక్టుకు సంబంధిత ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకోవడంతో పాటు వారికి అందుతున్న మధ్యాహ్న భోజనం, ఇతర వివరాలు తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని, లబ్దిదారులకు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని తెలిపారు. నిర్మాణ స్థాయికి అనుగుణంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి అయిన బిల్లులు సంబంధిత లబ్దిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అధికారులకు పలు సూచనాలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో అందిస్తున్న త్రాగునీరు సరిగా రావడం లేదని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా నీటిని పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి, వెంటనే నీటిని పరీక్షించి, ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్భంగా నూతనంగా నిర్మించబడిన మూత్రశాలలను వినియోగించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఎత్తు, బరువు, కొలతలు స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో ఆహారం, అవసరమైన మందులు అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం టేకులపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులు వేగవంతం త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, లబ్దిదారులు చేపట్టిన నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలని తెలిపారు. అంతకు ముందు బెల్లంపల్లి మండలం చెర్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులు, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కన్నెపల్లి మండల తహశీల్దార్ శ్రావణ్ కుమార్, ఏపిఓ, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డాక్టర్ల సేవలు వెలకట్టలేనివి

### మానవ హక్కుల సంఘ రాష్ట్ర చైర్మన్ సలీం

టైమ్స్ ఆప్ వార్తా - సదాశివనగర్



డాక్టర్లసేలు వేల కట్టలేనివని, గ్రామీణ ప్రాంతంలో గ్రామీణ వైద్యులు గ్రామాల్లో ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ రాత్రినక, పగలనక కష్టపడుతున్నారని డాక్టర్లు దైవంతో సమానమని రాష్ట్ర మానవ హక్కుల సంఘ చైర్మన్ యం.ఏ. సలీం అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వృత్తి అనేది కత్తి మీద సాము లాంటిదని, ప్రతి ఒక్కరూ డాక్టర్లను గౌరవించాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్లు లేకపోతే సమాజంలో మానవ మనగడకు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఆర్ఎంపీ డాక్టర్ల సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు. పల్లెల్లో సకాలంలో వైద్య సేవలు అందిస్తూ అభాగ్యులేందరినో మానవసేవయే మాధవ సేవగా భావించి కరోనాకాలం నుండి నేటి వరకు డాక్టర్లు అంకితభావంతో పనిచేస్తూ ముందుకెళ్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు డాక్టర్లను గౌరవించాలన్నారు. ఆర్ ఎం పి డాక్టర్లు నరసింహచారి, ఆకుల ఆంజనేయులు, తిరుపతి రమేష్, వడ్ల ఆంజనేయులు, బి. సత్యనారాయణ, కుమ్మరి శంకర్, రవి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఇక శ్రీనివాసరావు, శ్రీమాన్ స్వామి, కుమ్మరి శీను, కాలమెల్ల శంకర్, సాధక్ అలీ, మాధురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



నిజామాబాద్ జిల్లా నూతన ఇంచార్జి మంత్రిగా నియమితులైన రాష్ట్ర పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమశాఖమంత్రిసీతక్కఆధ్వర్యంలో మంగళవారం నాడు నిజామాబాద్ లోని ఈవీఎం గార్డెన్స్ లో జరిగిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతారావుపాల్గొన్నారుఈ సమావేశంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుమాట్లాడుతూముఖ్యమంత్రిరేవంత్రెడ్డినాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రఆర్థికపరిస్థితి బాగాలేకున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్కార్డులపంపిణీ,సన్నబియ్యం, రైతు భరోసా, సన్నాలకు బోనస్, పంట నష్ట పరిహారం, ఇన్పుట్సబ్సిడీలు,సబ్సిడీ సిలిండర్, ఉచిత కరెంట్, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,మహిళా సంఘాలకుబి ప్రోత్సాహం,రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు, ప్రభుత్వ బిఉద్యోగాల భర్తీ, కొత్త నోటిఫికేషన్లు, యువత ఉపాధి కల్పనకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ,ప్రభుత్వపాఠశాలలబలోపేతం,రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం ఇలాఎన్నోఅభివృద్ధి,సంక్షేమకార్యక్రమాలుచేపడుతున్నామనిచెప్పారు.అందుకనిమనమందరం వీటిని ప్రజలలోకిబలంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలనికోరారు.-ాబోయేస్థానిక సంస్థలఎన్నికలలోఉమ్మడినిజామాబాద్ జిల్లాలోకాంగ్రెస్జెండాఎగరవేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలోఉమ్మడినిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సేవలను పునరుద్ధరించాలని వినతి పత్రం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయి బాబా

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుంచి గతంలో నడిపిన ఆర్టీసీ సేవల ను. పునరుద్ధరించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా పత్రిక సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేటలో బస్సు డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు, నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ తుంగతుర్తి కి బస్సు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఖమ్మం వైదరీత్యా మా నియోజకవర్గం నుండి చాలామంది ఉదయం గతంలో సూర్యాపేట డిపో నుండి ఖమ్మం వేసినప్పుడు ప్రజలు అధిక జనాభాతో బస్సు సౌకర్యం ఉండడంతో బాధలు పోయినాయి అని అనుకున్నారు, కానీ ఈరోజు విద్య కోసం వ్యాపారం కోసం సూర్యాపేట నుండి వరంగల్ నడిచే బస్సులను బందు చేయడంతో చాలా ఇబ్బంది అవుతున్నాదని పలు మండలాల రైతులు విద్యార్థులు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. తక్షణమే ఇప్పటికైనా సూర్యాపేట డిపో మేనేజర్ ఈ మధ్యకాలంలో ప్రభుత్వం 75 బస్సులను బ్యాటరీ తో నడిచే బస్సులను విడుదల చేయడం అందరికీ తెలిసిన విషయమే, కావున కొన్ని బస్సులను హైదరాబాద్ కు సూర్యాపేట నుండి అర్వపల్లి, జనగాం మీదుగా మరికొన్ని బస్సులను సూర్యాపేట అర్వపల్లి,నకరేకల్లు మీదుగా ఎల్బీనగర్ నడపడం జరుగుతున్నది కానీ మా తుంగతుర్తి హెడ్ కోటర్ మండలం నుండి ఇటు వరంగల్ మరోపక్క ఖమ్మం జిల్లాలకు వెళ్లడానికి సెంటర్లో మా గ్రామం ఉన్నది కావున చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. తక్షణమే సూర్యాపేట డిపో నుండి మా తుంగతుర్తి నియోజకవర్గం మీదుగా ఎలక్ట్రిక్ బస్సులను పల్లె బస్సులను వేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు,జిల్లా కౌన్సిల్ నెంబర్ కత్తుల నరేష్ పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-07-2025)1234_times of varha main (13-2).qxd 7/2/2025 9:03 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
02-07-2025


# ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుకను వేగంగా అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో భాగంగా పనులకు అవసరమైన ఇసుకను త్వరగా అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుకను వేగంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుకను టిజిఎండిసి ఆధ్వర్యంలో అందించాలని, పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. పనులకు అవసరమైన కంకరను జీరో పర్మిట్ సిస్టమ్ తో వాహనాలకు వే-బిల్ ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కనపడని దేవుళ్ళ కంటే - కనిపించే దేవుళ్లు డాక్టర్స్

## నేషనల్ డాక్టర్స్ డే రోజున డాక్టర్లను సన్మానించిన సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల పరిధిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లను హాస్పటల్ సిబ్బంది నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాజుల సోమన్న పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నిస్వార్థ సేవతో అంకితభావంతో నిరంతరం ఆరోగ్య సంరక్షణ కోసం శ్రమించే ప్రతి వైద్యుడికి శతకోటి వందనాలు. మీరు కేవలం వైద్యులు కాదు మాకు కొత్త జీవితాన్ని ప్రసాదించే ఆశాజ్యోతి మీ నైపుణ్యం ఓర్పు కరుణ లక్షలాది మందికి ఆసరాగా జీవితాన్ని ఆరోగ్యంగా ఇచ్చే భాగ్యం మీతోనే అవుతుంది. కష్టకాలంలో కుటుంబ సభ్యుల వలె నిలబడి అలుపెరుగని పోరాటం చేసి ఎంతోమందికి పునర్జన్మ ఇచ్చిన మీ సేవ వెలకట్టలేనిది,నిరంత ర కృషిని ఈ సమాజం ఎన్నటికి మరిచిపోదు, ప్రతి ఒక్కరికి వైద్యం అందించే డాక్టర్లకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు,మీ సేవకు మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము అని తుంగతుర్తి రిటైర్డ్ ఉపాధ్యాయ భవనంలో హాస్పటల్ సిబ్బంది పలువురు హెడ్ నర్సులు సిస్టర్లు పాల్గొన్నారు.



# ప్రముఖ గాయకుడు నల్లగొండ గద్దర్‌ను కలిసిన మహమ్మద్ జాంగిర్

టైమ్స్ అప్ వార్తా సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



తెలంగాణ ఉద్యమ చరిత్రను తమ ఆటపాటతో మారుమోగించిన ఉద్యమకారుడు నల్లగొండ గద్దర్‌ని మహమ్మద్ జహంగీర్ చౌటుప్పల్ మండల కేంద్రంలోని కార్యక్రమం సందర్భంగా కలిసి అభివందనాలు తెలిపారు అనంతరం జహంగీర్ మాట్లాడుతూ పాట ఆట ఈ గొంతు వేలాది ప్రజలను ఉత్తేజపరుస్తూ మళ్లీ దిశ తెలంగాణ ఉద్యమ కు బాసటగా నిలిచింది భవిష్యత్తులో తెలంగాణ ఉద్యమకానా నేటి తరం విద్యార్థులకు యువకులకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది త్యాగాల వెనుకన పాట ఆటలతో చైతన్యం పరుస్తూ అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం తన పాట ద్వారా ఆట ద్వారా కొనసాగుతుందని తెలిపారు అశ్లీల చిత్రాలపైన తెలంగాణ మరోసారి ఉద్యమానికి శ్రీకారం చుట్టుముట్టే అవకాశం ఏర్పడుతుంది ర్యాగింగ్ ల పేరుతో అశ్లీల చిత్రాలతో మహిళలను వేధిస్తున్న ఈ సమాజంలో ప్రజల గొంతుకై నిలుస్తుంది అన్నారు పాటకు ఆటకు మరణం ఉండదు ప్రజల గుండెల్లో చిరస్మనీయంగా నిలిచిపోయే పాట ప్రతి గుండెల్లో ఉంటుంది కానీ నేటి సమాజంలో కళా రంగం పూర్తిగా నిర్వీర్యంగా దినదినంగా చేజారి పోతుందని అన్నారు

# బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో సంక్షేమశాఖల అధికారులు, పోలీసు, కార్మిక, విద్య, వైద్య-ఆరోగ్యశాఖల అధికారులతో ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడి, వారికి మంచి భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభమైన బడి మానివేసిన పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు, బాల కార్మికులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించాలన్నారు. కార్మిక శాఖల అధికారులు బృంద సభ్యులతో కలిసి పరిశ్రమలు, దుకాణాలు, నిర్మాణ ప్రాంతాలు ఇతర ప్రదేశాలను సందర్శించి, బాల కార్మికులను గుర్తించాలని తెలిపారు. 14 సంవత్సరాలలోపు వయసుఉ కలిగి బాల కార్మికులు పని చేస్తున్నట్లుగా గుర్తించినట్లయితే సంబంధిత సంస్థల యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, బాధిత బాలలకు నష్టపరిహారం అందించాలని సూచించారు. బాల్యవివాహాలను నిర్మూలించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు, 1098, 100 నెంబర్లలో తెలియజేయవచ్చునని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. అనాథలకు ప్రధానమంత్రి కేర్ నుండి అందించే ఆర్థిక సహాయం అర్హులైన అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తించబడిన బాల కార్మికులకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉ న్నట్లయితే వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించాలన్నారు. జూలై 31 వరకు బృందాలుగా మారి, జిల్లాలోని అన్ని పని ప్రదేశాలను సందర్శించి, తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కార్యక్రమాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్మన్ వహీద్, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్ దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, బాలల పరిరక్షణ కమిటీ అధికారి ఆనంద్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏడు మొబైల్ ఫోన్‌లు బాధితులకు అందజేత

## మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న, చోరీకి గురైన ఏడు మొబైల్ ఫోన్ లను సిఈఐఆర్ పోర్టల్ తో గుర్తించి, మంగళవారం మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, వివిధ సందర్భాలలో పలువురు బాధితులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకోగా, బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదు నమోదు చేయగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, పోగొట్టుకున్న ఏడు మొబైల్ ఫోన్ లను వెతికి, పట్టుకొని, బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా 24 గంటల లోపు ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసుకోగలరని, దీంతో మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటివరకు పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 197 పోయిన మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోయిన మొబైల్ ఫోన్లను వెతికి పట్టడంలో ముఖ్య పాత్ర పోషించిన పట్టణ పోలీస్ స్టేషన్ టెక్ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ ను అభినందించారు. ఈ సందర్భంగా బాధితులు మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విస్తృత తనిఖీలు నిర్వహించిన కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

## రేషన్ షాపును సందర్శించి సన్నబియ్యం పంపిణీపై ఆరా

## భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన

## ఎరువుల పంపిణీ కేంద్రం తనిఖీ, పశు వైద్యశాల సందర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు జరిపారు. తహశీల్ కార్యాలయంతో పాటు రేషన్ షాపు, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. స్థానికంగా గల గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించి పనితీరును పరిశీలించారు. ముందుగా తహశీల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 3480 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ వెంకట్ రావు తెలుపగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటవెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందల్వాయి లోని 12 నెంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. లబ్దిదారులకు మూడు నెలలకు సంబంధించి ఒకేసారి అందించిన సన్న బియ్యం పంపిణీ పూర్తి స్థాయిలో జరిగిందా అని డీలర్ ను ప్రశ్నించారు. జూన్ నెలాఖరు నాటితోనే పంపిణీని పూర్తి చేశామని తెలుపగా, కలెక్టర్ రికార్డులలో వివరాలను పరిశీలించారు. అక్కడి నుంచి కలెక్టర్ స్థానికంగా గల ఎరువుల పంపిణీ కేంద్రానికి చేరుకొని, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలకరించి, అవసరమైన ఎరువులు సక్రమంగానే అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల సరఫరా సంతృప్తికరంగా ఉందని రైతులు తెలుపగా, జిల్లాలో యూరియా సహా ఇతర అన్ని ఎరువుల నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రస్తుత అవసరాలకు సరిపడా ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని, ముందస్తుగానే ఎక్కువ నిలువలను సమకూర్చుకోవాలనే ఆదుర్దా వద్దని హితవు పలికారు. ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. అక్కడి నుంచి కలెక్టర్ గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించారు. అవసాన దశలో ఉన్న భవనాన్ని గమనించి, అవసరమైన మరమ్మతులు చేయించాలని డాక్టర్ గంగా ప్రసాద్ కు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# నిరుద్యోగ ఎంబిసి యువతకు ఉచిత శిక్షణ

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని ఎంబిసి నిరుద్యోగ యువతకు తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ - హైదరాబాద్ ఆధ్వర్యంలో వివిధ నైపుణ్యాలను పెంపొందించేందుకు హైదరాబాద్లో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం మంగళవారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వయస్సు 21 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలని, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (ఎంబిసి 36 కులాల వారు మాత్రమే), ఆదాయ ధ్రువీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతంలో 1 లక్ష యాభై వేల రూపాయలు, పట్టణ ప్రాంతంలో 2 లక్షల రూపాయల వరకు) కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు జూలై 12 లోగా ఆన్లైన్లో tgobmms.cgg.gov.in వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారానికి ధృవపత్రాలను జత చేసి, జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-5లో గల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో జూలై 14 లోగా సమర్పించాలని సూచించారు. అర్హత గల అభ్యర్థులకు 4 రోజులు శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ కాలంలో అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్, భోజనం, వసతి సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. జిల్లాలోని ఎంబిసి నిరుద్యోగ యువతీ యువకులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పోచమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం.

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో 16వార్డులో పోచమ్మ ఆలయ నిర్మాణానికి పలువురు విరాళాలు అందజేశారు. మంగళవారం పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కొత్త రాజేశ్వర్ 51వేలు అందజేశారు. అయన తల్లి దండ్రులైన కొత్త గోవింద్ బక్రమ్మ జ్ఞాపకార్థం పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందించారు.పట్టణంలోని మరో వ్యాపార వేత్త ప్రదీప్ గుప్తా దంపతులు తమ ఖర్చులతో ఆలయంలోని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపారి సునీల్ 11వేల రూపాయలను పట్టణ అభివృద్ధి మహాలక్ష్మి ట్రస్ట్ కు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి,కార్యదర్శి బీర్కూరు శంకర్,కోశాధికారి గమరపేట శ్రీను,మారుతి మందిరం చైర్మన్ గుండెడి శంకర్,ఎంబెల్లి గంగారాం,సంగ్రామ్,పెద్దకాపు సాయిలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మొత్తం 16 సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం స్థానిక బస్టాండ్‌లో అల్పాహార వితరణతో సేవా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.అంగన్‌వాడీ కేంద్రాలలో పలకలు పంపిణీ చేయగా,ఎడపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఆంగ్ల బోధనకు తోడ్పడేలా డిక్షనరీలను అందజేశారు.అలాగే ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులు వైద్య సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సేవా కార్యక్రమాలు ఎడపల్లి, మంగళ్‌పహాడ్,జైతపూర్, కుర్నాపల్లి గ్రామాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పుష్ప, గంగారెడ్డితో పాటు ప్రతినిధులు మెర్సీ, సూర్యనారాయణ, బంజశంకర్, కదం ప్రకాష్, మనోజ్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగికి నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/నందిపేట్




భద్రాద్రికొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి మండలానికి సంబంధించిన ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ బత్తుల రాజేష్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నిజామాబాద్ జిల్లా లోని నందిపేట్ మండల కేంద్రంలో గల మండల విద్యా వనరుల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వం బత్తుల రాజేష్ కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సమగ్ర శిక్ష ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని మరియు బత్తుల రాజేష్ కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రభుత్వం సమ్మె విరమింప చేసిన సందర్భంలో ఇచ్చిన హామీ ప్రకారం సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని సమ్మె విరమణ ఒప్పందాలను తూచా తప్పకుండా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు నాగేష్ గౌడ్, విద్యాసాగర్, శ్రీనివాస్ పవిత్రన్, సురేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
02-07-2025


# బహిరంగ ప్రదేశాలలో మద్యపానంపై నిషేధం కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్ డిజె సౌండ్స్ పై సైతం నిషేధాజ్ఞలు**

**కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. మద్యం సేవించి వీధుల్లో, రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియుల ఆగడాలకు కళ్లెం వేయడం తోపాటు ప్రజల భద్రత,రక్షణ కోసం నిషేధాజ్ఞలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు జూలై 01,2025 నుండి ఆగస్టు 01,2025 వరకు కొనసాగుతాయన్నారు.పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం సైతం ఉందని తెలిపారు.నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)223,హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలను సైతం పొడగింపు ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు.చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించామన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్లు వినియోగిస్తున్నారని, అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే, సంబంధిత డివిజన్ ఏసిపి ల నుండి అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో నిబంధనలు ఉన్నాయన్నారు. ఈ నిషేధాజ్ఞలు సైతం జూలై 01,2025 నుండి ఆగస్టు 01,2025 వరకు కొనసాగుతాయన్నారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం సైతం ఉందని తెలిపారు.నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)223,హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7(1),2016 యాక్ట్, 22(1)(ఏ) నుండి (ఎఫ్), 22(2)(ఏ)(బి), 22(3) సిటి పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫసలీ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం జూలై 01, 2025 ఉదయం 6 గంటల నుండి ఆగస్టు 01, 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందన్నారు. ఈ సెక్షన్లో ప్రకారం రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. అటువంటి కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. బంద్ ల పేరిట వివిధ కారణాలు చూపుతూ, బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రత పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

## రాష్ట్ర రాజధానిలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



హైదరాబాద్ లో మంగళవారం రోజు ప్రైవేట్ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని డాక్టర్ రక్షిత పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో వైద్యులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులు, కరోనా మహమ్మారి వంటి క్లిష్ట సమయాల్లో వైద్యులు అందించిన సేవలను కొనియాడారు. డాక్టర్ బి.సి. రాయ్ ఆశయాలకు కట్టుబడి ఉంటామని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, నర్సులు, తదితరులున్నారు

## గాంధారిలో యూరియా కొరతపై రైతుల ఆందోళన..

**ప్రధాన రహదారిపై ధర్నా**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా పంపిణీ తీరుపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమకు సరిపడా యూరియా అందడం లేదని ఆరోపిస్తూ, భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున గాంధారి-బాన్సువాడ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గత నాలుగు రోజులుగా యూరియా కోసం ఎదురుచూస్తున్నామని, అయితే తమకు యూరియా బస్తాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు కేవలం రెండు సంచుల యూరియా మాత్రమే ఇస్తున్నారని, ఇది తమ పంటలకు ఏమాత్రం సరిపోవడం లేదని తెలిపారు. ప్రైవేట్ షాపుల్లో యూరియా కొనుగోలు చేయాలనుకుంటే, యూరియా బస్తాలతో పాటు ఇతర మందులు కూడా కొనుగోలు చేయాలని షాపుల యజమానులు బలవంతం చేస్తున్నారని, లేకపోతే యూరియా ఇవ్వడం లేదని రైతులు వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు సరిపడా యూరియా బస్తాలను సహకార సంఘం ద్వారా అందించాలని రైతులు డిమాండ్ చేశారు. అలాగే, ప్రైవేటు దుకాణాల యజమానులు యూరియాతో పాటు ఇతర మందులను కొనుగోలు చేయాలని బలవంతం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి వారికి అవసరమైన యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని రైతులు డిమాండ్ చేశారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-సదాశివనగర్





జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని అఖిల ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ పుట్ట మల్లికార్జున్, డాక్టర్ పుట్ట భవానిలను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, దళిత బహుజన ఫ్రంట్ మాజీ జిల్లా అధ్యక్షులు రాజేందర్ సభ్యులు వైద్యులను శాలువాతో సత్కరించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, లీగల్ సెల్ అధ్యక్షురాలు న్యాయవాది షబానా బేగం, మహిళా అధ్యక్షురాలు సట్ల జమున, కామారెడ్డి జిల్లా ప్రతినిధులు కట్లకుంట రామచందర్, అన్వర్ గౌరీ, శ్రీకాంత్ (అభి )శ్రీనివాసరావు,, ఎం.వి భాస్కర్, శ్రీనివాస్, రాజు, న్యాయవాది నరసింహా చారి, మొహమ్మద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి.

**ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి**

**ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాల అభివృద్ధికి హామీ...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి కోరారు. మంగళవారం ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాలలో బ్యూటీషియన్, అగ్రికల్చర్ కోర్సుల గదులను ప్రారంభించిన అనంతరం, ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ గురుకుల పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులను ఆయన అభినందించారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి నిర్మాణాలను చేపట్టడం పట్ల కూడా ఆయన ప్రశంసించారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పాఠశాల అభివృద్ధిలో కొంత వెనుకబడిందని ఆయన పేర్కొన్నారు.పాఠశాల ప్రాంగణంలో ప్రకృతి సేద్యం కోసం ఉన్న స్థలంలో త్వరలో పాలీహౌస్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.అలాగే, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు మంజూరు చేయిస్తామని,పాఠశాలకు రంగులు వేయించడానికి నిధులు అందజేస్తామని తెలిపారు. పాఠశాలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచే బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్ ,రజితయాదవ్, మల్కారెడ్డి,ఈరంటి లింగం, శరత్ రెడ్డి, తహసిల్దార్ దత్తాత్రి, కళాశాల ప్రిన్సిపాల్ గంగాశంకర్, పాఠశాల, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## "క్రీడలు జీవితాన్నే మార్చేస్తాయి"

**నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



క్రీడల్లో నిరంతరం ప్రాతినిధ్యం వహించడమే కాకుండా నిరంతర సాధన చేయడంతో జీవితాన్నే మార్చేస్తాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగారంలోని రాజారాం స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి సిపి సాయి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుట్బాల్ ఎందుకు ఆడతారు, ఫుట్బాల్ అంటే ఏమిటి, ఫుట్బాల్ ఒక టీం గేమ్ అంటే ఆషామాషి క్రీడాకాదని ఫుట్బాల్ టెక్నిక్ తో ఆడాల్సిన గేమ్ కాబట్టి ఫుట్బాల్ ను రోజుకు నాలుగు గంటలైనా సాధన చేసినప్పుడే ఫుట్బాల్ క్రీడాంశంలో పట్టు సాధించగలుగుతాం అని అన్నారు. అదేవిధంగా చదువుతోపాటు క్రీడలు అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 350 కోట్ల నిధులను క్రీడాభివృద్ధి కొరకు కేటాయించిందని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలో కోచ్ లు లేకుండా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం, జిల్లాలో అర్జున అవార్డు గ్రహీతలు ఉన్నారని ఆయన అన్నారు. ఇక్కడ నిర్వహించిన రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలను అభినందిస్తూ ఓటమి చెందిన క్రీడాకారులు బాధపడకుండా గెలుపు కోసం రోజు క్రీడలను సాధన చేయాలని ఆయన సూచించారు.

**అనంతరం గెలుపొందిన విజేత జట్టు**

రంగారెడ్డి, రన్నర్ అప్ గా నిలిచిన నిజామాబాద్ జట్లకు ట్రోఫీలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి బి. నర్సయ్య, జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి మహమ్మద్ జావిద్, కాంగ్రెస్ నాయకులు ఖుద్దుస్, ఫుట్బాల్ కోచ్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో నీళ్ల కష్టాలు... అభివృద్ధి శూన్యం

**గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి శూన్యం**

**పట్టించుకోని అధికారులు పాలకులు**

**నెలకు 10 లక్షలు పైచిలుకు నిధులు ఉన్న అభివృద్ధి కుంటుపాటు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)






తుంగతుర్తి మండల కేంద్రం అయిన తుంగతుర్తి గ్రామంలో సౌకర్యాల కొరత ప్రజలను అతలాకుతలం చేస్తోంది. నెలకు రూ.10 లక్షలకు పైగా నిధులు వచ్చేవి... కానీ వాటి వినియోగం ప్రశ్నార్థకంగా మారింది. గ్రామస్థులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికే రెండేళ్లుగా త్రాగునీటి సమస్య తలెత్తింది. గ్రామానికి ఇరువైపులా బోర్లు ఉన్నా సరైన సరఫరా లేదు. కొన్ని వీధుల్లో రోజు విడిచి రోజు నీరు వస్తుంటే, బజారు ప్రాంతాల్లో నాలుగు రోజులకు ఒకసారి మాత్రమే నీరు వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వాటర్ ఫిల్టర్ కొన్నేళ్ల క్రితమే దెబ్బతిన్నా ఇప్పటికీ మరమ్మత్తు జరగలేదు. దీంతో ప్రజలు ప్రైవేట్ వాటర్ బాటిళ్లపైనే ఆధారపడుతున్నారు. ఒక్కో క్యాన్‌కు రూ.10 నుంచి రూ.15 వసూలవుతోంది. గ్రామంలోని వీధిలైట్లు పనిచేయకపోవడంతో రాత్రిపూట ప్రజలు చీకట్లో నడవాల్సిన పరిస్థితి. పలు వీధుల్లో పాములు, తేళ్ల బెడదతో ప్రజలు ఆసుపత్రులు చేరుతున్నారు. వర్షాకాలంలో ఈ బెడద మరింత పెరిగిందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇక మురికికాలువలు ఊడి చెత్తతో నిండిపోవడం, దుర్వాసన రావడం, దోమల బారిన పడుతున్నామని అంటున్నారు. ఎన్నిసార్లు పంచాయతీకి, ఎంపీడీవోకి ఫిర్యాదు చేసినా పది రోజుల పనులు చేసి మళ్లీ పట్టించుకోకుండా వదిలేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. తుంగతుర్తిలో ఫైర్‌స్టేషన్ లేదు. మండల కేంద్రం అయినా అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో మంటలు చెలరేగినపుడు సూర్యాపేట నుంచి వాహనం వచ్చేలోపే ప్రమాదం జరుగుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. మండలానికి ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. "ఇన్నిసార్లు మొరపెట్టుకున్నా వినిపించుకోరు సారు... మా తుంగతుర్తిని ఎవరు బాగు చేస్తారు?" అంటూ ప్రజలు వేదన వ్యక్తం చేస్తున్నారు.

## జీవన విధానంలో హెల్త్, వెల్త్ సరి సమానంగా చూసుకొని ముందడుగు వేయాలి

**ప్రముఖ కంటి వైద్య నిపుణులు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు**

**డాక్టర్ పి. బి. కృష్ణమూర్తి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మానవ జీవన విధానంలో హెల్త్, వెల్త్ ఈ రెండింటిని సరి సమానంగా చూసుకొని ముందడుగు వేయాలని రోటరీ క్లబ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పి. బి. కృష్ణమూర్తి అన్నారు. రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో జులై 1 డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే ను పురస్కరించుకొని స్థానిక ప్రముఖ హోటల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ డాక్టర్లను, చార్టెడ్ అకౌంట్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ రోటరీ నూతన కార్యవర్గ ప్రారంభ రోజు సమాజానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సేవ చేస్తున్న ప్రొఫెషన్లను సన్మానించడం ఒక అదృష్టమని కొనియాడారు. మానవ జీవనంలో హెల్త్, వెల్త్ సరి సమానంగా చూసుకొని ముందడుగు వేయాలని, వీరికి సలహాలు సూచనలు డాక్టర్లు, అకౌంటెంట్లు ఇస్తారన్నారు. అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యాం సుందర్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవం పోసేది భగవంతుడైతే ఆ జీవం ఉన్నంతకాలం రక్షించేది వైద్యుడని అన్నారు. సమాజానికి సేవలు అందిస్తున్న డాక్టర్లు, చార్టెడ్ అకౌంట్ లో నాణ్యమైన పారదర్శక సేవలను అందిస్తూ ప్రజల కోసం సేవ చేస్తున్న వీరికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. తదనంతరం ప్రముఖ వైద్యులైన డాక్టర్ కునాల్ వ్యవహారే (గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్), డాక్టర్ గౌరవ్ లచ్చురియ (న్యూరో సర్జన్), డాక్టర్ మహేష్ లాహోటి (పిల్లల వైద్య నిపుణులు), చార్టెడ్ అకౌంట్లు అయిన ఆర్. ప్రవీణ్, గౌరవ్ జవహర్, ఇంగు ఈశ్వర్, నవల రాందార్ లకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యదర్శి గోవింద జవహర్, కోశాధికారి జుగల్ కిషోర్, డైరెక్టర్ సర్వీస్ ప్రాజెక్టు రాజ్ కుమార్ సుబేదార్, కార్యనిర్వాహణాధికారి శ్రీకాంత్ జవహర్, తాజా మాజీ అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి విజయ రావు, రేకులపల్లి గంగారెడ్డి, సభ్యులు డాక్టర్ డీజే వ్యవహారే, ఆకుల అశోక్, ఇంగు రాజేశ్వర్, చిలక ప్రకాష్, తులసి దాస్ పటేల్, బెజుగం అశోక్, ఆర్. జగదీశ్వరరావు, వి. శ్రీనివాసరావు, శ్రీరామ్ సోనీ, జితేంద్ర మలాని, సతీష్ షహ, జ్ఞాన ప్రకాష్, ఎం. వి. ప్రసన్న, జుగల్ సోనీ, వీరేంద్ర పరమార్, పార్సి రాజేశ్వర్, సుధీర్ గుప్తా, డాక్టర్ అంకిత్ గర్వాల్, డా.నవీన్ మాలు తదితరులు పాల్గొన్నారు.




since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
02-07-2025


# ప్రభుత్వ పాఠశాలల్లో సెల్ ఫోన్ల బెడద...

**తగ్గుతున్న ఉత్తీర్ణత శాతం...**

**పట్టించుకోని ఉపాధ్యాయులు...**






టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ పాఠశాలలు,గురుకులాల్లో తరగతి గదుల్లో సెల్ ఫోన్ల వాడకంపై ప్రభుత్వం కఠినమైన నిషేధం విధించినప్పటికీ, చాలాచోట్ల ఈనిబంధనలు గాలికి వదిలేసినట్లు కనిపిస్తోంది. కొందరు ఉపాధ్యాయులు తరగతి గదుల్లోనే విచ్చలవిడిగా సెల్ ఫోన్లను ఉపయోగిస్తుండటంతో విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది.దీని ఫలితంగా ఉత్తీర్ణతా శాతం పడిపోవడమే కాకుండా,పాఠశాలల మొత్తం పనితీరుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది.ఎడపల్లి ఉన్నత పాఠశాలలో దిగజారుతున్న ప్రమాణాలుఎడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల దీనికి ప్రత్యక్ష ఉదాహరణ.ఈ పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణతాశాతం గణనీయంగా పడిపోయినప్పటికీ, కొందరు ఉపాధ్యాయులు తమ తీరు మార్చుకోవడం లేదు.పాఠశాల సమయంలో విద్యార్థులకు బోధించాల్సిన ఉపాధ్యాయులు సెల్ ఫోన్లలో ముచ్చట్లతో కాలం వెళ్లబుచ్చుతున్నారు.తమను ఎవరూ అడిగేవారు లేరన్న ధీమాతో తరగతి గదుల్లో ఫోన్లను విస్తృతంగా వాడుతున్నారు. శ్రీనివాస్ ఉపాధ్యాయుడి నిర్లక్ష్యం ముఖ్యంగా,ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆంగ్ల మాధ్యమం బోధించే శ్రీనివాస్ అనే ఉపాధ్యాయుడు తరగతి గదిలో యథేచ్ఛగా సెల్ ఫోన్ వాడుతున్నట్లు గుర్తించారు.అదే సమయంలో చాలామంది విద్యార్థులు కిటికీల పైన కూర్చుని అల్లరి చేస్తున్నప్పటికీ, శ్రీనివాస్ ఉపాధ్యాయుడు వారిని పట్టించుకోకుండా సెల్ ఫోన్‌లో కాలక్షేపానికి నిమగ్నమయ్యాడు.ఇది విద్యార్థుల చదువులకు తీవ్రంగా ఆటంకం కలిగిస్తోందని పలువురు పేర్కొంటున్నారు.

### మండల విద్యాశాఖ అధికారి స్పందన...

ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి శివలింగ్ గాలప్పను వివరణ కోరగా,తరగతి గదిలో సెల్ ఫోన్లు వాడరాదని కచ్చితంగా ఆదేశాలు ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు పాఠశాలకు రాగానే తమ సెల్ ఫోన్లను ప్రధానోపాధ్యాయుడు లేదా జూనియర్ అసిస్టెంట్ లేదా సమానమైన హోదా గల వ్యక్తులకు అప్పగించాలని నిబంధన ఉందని ఆయన గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై ఉన్నతాధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకుంటామని గాలప్ప తెలిపారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని శ్రీసాయి ప్రైవేట్ ఆసుపత్రులలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై వైద్యుల సేవలను కొనియాడారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు దేవుళ్లతో సమానమని, ముఖ్యంగా కరోనా మహమ్మారి వంటి క్లిష్ట సమయాల్లో వారు ప్రాణాలకు తెగించి అందించిన సేవలు వెలకట్టలేనివని వారు ప్రశంసించారు.ఈ సన్మానానికి స్పందిస్తూ, వైద్యులు జయప్రకాశ్ సింగ్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యమే తమ ప్రథమ కర్తవ్యమని, వారి అభిమానమే తమకు గొప్ప బలమని పేర్కొన్నారు. డాక్టర్ బి.సి. రాయ్ ఆశయ సాధనకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయప్రకాశ్ సింగ్ జాదవ్, డాక్టర్ కల్పన, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నాయకులు, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రమం

**బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పీటీసి హరలే తానాజీ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలో మంగళవారం రోజు జాతీయ వైద్యుల దినోత్సవము సందర్భంగా డాక్టర్ రాజమౌళి, డాక్టర్ సరళ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో వైద్యులను శాలువాలు, పూలమాలలతో సత్కరించామని ఆయన తెలిపారు . ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులు, కరోనా మహమ్మారి వంటి క్లిష్ట సమయాల్లో వైద్యులు అందించిన సేవలను కొనియాడారు. డాక్టర్ బి.సి. రాయ్ ఆశయాలకు కట్టుబడి ఉంటామని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమం లో ,డాక్టర్ లు,వైద్య సిబ్బంది,బిజెపి కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధిస్తే మెరుగైన ఫలితాలు

**మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి**

**ఎంఈఓ లు, హెడ్మాస్టర్లు, విరమణ పొందిన వారికి ఘన సన్మానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. 2024 - 2025 ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధిస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదివరకటితో పోలిస్తే ప్రభుత్వ బడులలో ఉత్తీర్ణత ఎంతో మెరుగుపడిందని, ఇదే స్ఫూర్తితో వచ్చే విద్యా సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. ప్రత్యేకించి ప్రభుత్వ బడుల నిర్వహణ మెరుగయ్యేలా మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని, తమ సొంత ఇంటిని తీర్చిదిద్దుకునే విధంగానే సర్కారీ బడులలో ప్రమాణాలు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని బడులలో విద్యార్థులు సంఖ్య గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. చక్కగా పనిచేసే వారిని తప్పనిసరిగా ప్రోత్సహిస్తామని, ప్రతి ఒక్కరు తమ విధులకు పూర్తి న్యాయం చేస్తూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.., విద్యా, క్రీడ, పర్యాటక రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి పాఠశాలలో సౌకర్యాలు, విద్యా బోధన మెరుగుపడేలా కృషి చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్



పాఠశాలలు సైతం ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు వంటి వాటి బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో సీఎం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నారని అన్నారు. చాలాకాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఇటీవలే ప్రభుత్వం పూర్తి చేసిందని గుర్తు చేశారు. అదేవిధంగా వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పల్లికొండ, డొంకేశ్వర్, రాంపూర్, మెండోరా, అమ్రాద్, చౌట్పల్లి, జక్రాన్పల్లి, మోస్రా, కల్లెడి, రెంజల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులనూ సత్కరించారు. ప్రభుత్వ బడులలో అత్యధికంగా విద్యార్థులను చేర్పించిన బోర్గం (పి) హైస్కూల్, బోధన్ లోని రాకాసిపేట్ బాలికల ఉన్నత పాఠశాల, చిట్టాపూర్ ప్రైమరీ స్కూల్, తుంపల్లి ప్రైమరీ స్కూల్, ఫులాంగ్ బాలుర ఉచ్చతర ప్రాథమిక పాఠశాలల హెచ్.ఎంలను కూడా సత్కరించారు. ఇందులో భాగంగా తాజాగా పదవీ విరమణ చేసిన ముగ్గురు ఎంఈఓలు, ముగ్గురు హెచ్.ఎం లను ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్, ఎం.ఈ.ఓలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గజిటెడ్ హెచ్.ఎంలు, కాంప్లెక్ హెచ్.ఎంలు, ఎంఆర్పీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



నిజామాబాద్ జిల్లా లోని ఈవీఎం గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క గారి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ,..పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం ద్వారా పార్టీలో ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆయన ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున కార్గే సభను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నిజామాబాద్ పట్టణంలోని ఈవిఎం ఫంక్షన్ హాల్లో ఉమ్మడి నిజామాబాద్ జహీరాబాద్ పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, జహీరాబాద్ ఎంపి సురేష్ షట్కర్ . ఏనుగు రవీందర్ రెడ్డి (బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే)జై బాపూ జై భీమ్ జైసంవిధాన్కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా గట్టిగాతీసుకువెళ్దాం మనరాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# డాక్టర్ సాయి సంయుక్త్‌కు ఘన సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భముగా మేడ్చల్– మల్కాజిగిరి లోని పి.హెచ్. సి. మల్కాజిగిరి పరిధిలోని వల్వర్ నగర్ బస్తీ దావాఖాన మెడికల్ ఆఫీసర్ సాయి సంయుక్త్ కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ప్రజలకు అందుబాటులో రక్తపరిక్షలు అన్ని వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ సాయి తెలిపారు.సెగ్గెం తులసి స్టాఫ్ నర్సు , మెతుకు ఉప్పలయ్య సపోర్టింగ్ స్టాఫ్, రమణి కుమారి ఎం. పి హెచ్. ఎ , ఆశ వర్కర్లు విజయిని, జయంతి, అంకమ్మ, జ్యోతి ,తదితరులు ,పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మంగళవారం సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఎస్ విజయ్ చంద్ర నాగులవంచ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా రైతులకు నానో యూరియా వాడకం, దాని వలన కలుగు లాభాలు వివరించడం జరిగింది. అలాగే వరి పంటలో విత్తన శుద్ధి చేయడం వలన కలుగు లాభాలను వివరించడం జరిగింది. డెమో ద్వారా రైతులకు విత్తనశుద్ధిని ప్రాక్టికల్ గా చేపించడం జరిగింది మరియు ఆయిల్ ఫామ్ పంట గురించి దాని వల్ల కలుగు లాభాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస , వ్యవసాయ విస్తరణ అధికారులు కల్యాణి, కార్తీక్,అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,ఏటుకూరి రవి ,ఆలస్యం బసవయ్య, ఎల్లంపల్లి సతీష్, నన్నకఅప్పారావు,అంబటి లచ్చయ్య ,ఆలస్యం శ్రీనివాసరావు, అప్పారావు ,నెల్లూరి రమేష్,ఎల్లంపల్లి చిన్నప్పారావు,తన్నీరు రామకృష్ణ, అంబటి శ్రీను, కోలేటి పెద్దబ్రహ్మం, క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు


# బాన్సువాడ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు.....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

డాక్టర్స్ డే సందర్భంగా బాన్సువాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్స్ డా రాజశేఖర్ దంపతులకు బాలాజీ హాస్పిటల్స్ ,డా"సంతోష్ రెడ్డి దంపతులకు అన్విత హాస్పిటల్స్ ,డా"అచ్చుకట్ల జీవన్ దంపతులకు,డాఅంజిరెడ్డి కి మంగళవారం నాడు ఘనంగా సన్మానించడంజరిగింది. ఈ సందర్భంగా బాన్సువాడ లయన్స్ క్లబ్అధ్యక్షులు బెజగం వెంకట రమణ మాట్లాడుతు డాక్టర్స్ అంటే కనపడే దేవుళ్ళని,వారిని సన్మానించడం సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ పెద్దలు అంజిరెడ్డి,బునేకర్రుకాష్ ,గణేష్ ,ఖలీద్పాల్గొన్నారు.ఈకార్యక్రమాలు పేషంట్స్ ముందు చేయడం విశేషం.

# సమాచార హక్కుచట్టం 2005 ఆధ్వర్యంలో డాక్టర్లకు ఘనంగా సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ:



బాన్సువాడ మండలంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ 2005 ఆధ్వర్యంలో హన్మాజీపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హకిమ్, డాక్టర్ మానస, ఆయుర్వేదిక్ డాక్టర్ నద, సూపర్వైజర్ పాపమ్మ లకు మంగళవారం నాడు ఘనంగా సన్మానించడం జరిగిందని బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు వడ్లనారాయణ అన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు దేవుళ్లతో సమానమని, తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మణి ఇస్తారని పేర్కొన్నారు. ప్రజలందరికీ నిస్వార్థంగా సేవలు అందించేది డాక్టర్లు మాత్రమే. వారిపై ఎటువంటి దాడులు చేయరాదని, ప్రతిఒక్కరుడాక్టర్లను గౌరవించాలన్నారు.ఈకార్యక్రమంలో బాన్సువాడ మండల అధ్యక్షులు వడ్ల శివరాం శ్రీను, ఉపాధ్యక్షులు గాంధారి నారాయణ, సిబ్బంది దినాకర్, పండరీ, రాంచందర్, బిందు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, తదితరులు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 02-07-2025


# భూసేకరణ ప్రక్రియలో జాప్యానికి తావు ఉండొద్దు

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



జిల్లాలో చేపట్టే రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియ, చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ వీసీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ల విస్తరణ, రైల్వే పనులు, నీటి పారుదల, జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన తదితర వాటికి అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా కలెక్టర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇదివరకటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు ప్రగతి కనిపించేలా కృషి చేయాలని సూచించారు. బోధన్ - బాసర్ - భైంసా రోడ్డు నిర్మాణానికి సేకరించిన భూమికి సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. 63వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ, అభివృద్ధి, జానకంపేట - బాసర రోడ్డు వెడల్పు, నిజామాబాద్ - నర్సీ రోడ్డు మార్గంలో అర్సపల్లి వద్ద ఆర్ యూ బీ నిర్మాణం, మేడ్చల్ నుంచి ముద్ఖేడ్ వరకు రైల్వే డబ్లింగ్, సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణం తదితర పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, భూసేకరణపై పెండింగ్ లో ఉన్న అప్పీల్ లను వేగంగా పరిష్కరించాలని అన్నారు. వారం అనంతరం భూసేకరణపై మళ్ళీ సమీక్ష చేస్తామని, స్పష్టమైన ప్రగతి కనిపించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, ఎస్సారెస్పీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. నరేందర్, ఎం. సుధాకర్ పిలుపునిచ్చారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లను శ్రామిక భవన్, కోటగల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీం వర్కర్లైన కేజీబీవీ, మోడల్ స్కూల్, అంగన్వాడి సిబ్బందికి కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. కార్మికుల సాధించుకున్న హక్కులను సైతం మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి డి. కిషన్, జిల్లా నాయకులు సాయన్న, కిరణ్, రవికుమార్, గంగాధర్, చరణ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## 72 గంటల కళాశాలల బంద్ ను విజయవంతం చేయండి

### పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ల విడుదలకై పి డి ఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 2, 3, 4 టీవీలలో నిర్వహించే 72 గంటల డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కళాశాలల బంద్ ను విద్యార్థులు కళాశాలల యాజమాన్యాలు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో నీలం రామచంద్రయ్య భవన్లో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో బంద్ ప్ల కార్డ్స్ విడుదల చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేస్తుందని, కళాశాలల్లో పేద విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని, ఇంజనీరింగ్ మరియు ప్రొఫెషనల్ కళాశాలలో కోర్స్ ఫీజు వసూలు చేస్తున్నారని, ఈ విద్యా సంవత్సరం కళాశాలలు విద్యార్థుల నుండి ముందుగానే డబ్బులు చెల్లించుకొని ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విద్యార్థుల అకౌంట్స్ కి లింక్ కలిపి రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతుందని అన్నారు. అదే విధంగా లక్షల రూపాయలు డొనేషన్స్ తీసుకొని ఇంజనీరింగ్ కాలేజీలు సీట్లు అమ్ముకుంటూ ఇంజనీరింగ్ కాలేజీలు వ్యాపారం చేస్తున్నాయని అన్నారు.వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని పేద విద్యార్థుల భవిష్యత్ ను నిలబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు నిఖిల్, దేవిక, సాయి కిరణ్, దుర్గా ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల నిర్వహణను మరింతగా మెరుగుపర్చాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / ఇందల్వాయి

వన మహోత్సవంలో కీలకమైన నర్సరీల నిర్వహణలో మరింతగా మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన ఇందల్వాయి మండలం గౌరారంలో కొనసాగుతున్న నర్సరీని తనిఖీ చేశారు. పంపిణీకి సిద్ధంగా ఉన్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో మొక్కలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇళ్ల వద్ద నాటే మొక్కలను, అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఉద్దేశించిన మొక్కలను వేరువేరుగా విభజిస్తూ పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. వచ్చే సీజన్ వన మహోత్సవం కోసం ఇప్పటి నుంచి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుని,



తదనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి గురించి తన వెంట ఉన్న ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 32 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ తెలుపగా, 29 గ్రౌండింగ్ అయ్యాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 7 ఇళ్లు బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తయ్యాయని, మూడు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులు వేగంగా నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలని, క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరుపుతూ, లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట పంచాయతీ కార్యదర్శి ప్రేమలత తదితరులు ఉన్నారు.



## నయాబ్ తాసిల్దార్‌కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బదిలీ పై ఖమ్మం కలెక్టరేట్ కు వెళుతున్న నయాబ్ తహసిల్దార్ వీరభద్రు నాయక్ ను సన్మానించిన తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో అన్నదాతలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



రైతు నేస్తం కార్యక్రమంలో కురుమ గొర్రెలకు సంబంధించిన వ్యాధులు, వాటి నివారణ గురించి, అదేవిధంగా యూరియా వాడకము, జొన్న పంట సాగు మొదలగు విషయాలపై శాస్త్రవేత్తలు రైతులుకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడి విజయ్ చందర్,ఏవో మానస, ఏఈఓ లు కళ్యాణి,అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,ఏటుకూరి రవి ,ఆలస్యం బసవయ్య,ఎల్లంపల్లి సతీష్, నన్నకఅప్పారావు, అంబటి లచ్చయ్య ,ఆలస్యం శ్రీనివాసరావు, అప్పారావు ,నెల్లూరి రమేష్, ఎల్లంపల్లి చిన్నప్పారావు, తన్నీరు రామకృష్ణ, అంబటి శ్రీను, కోలేటి పెద్దబ్రహ్మం, క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్‌కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండలంలో నూతన తాసిల్దార్ గా నియమించబడిన కరుణాకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా నాగులవంచ గ్రామస్తులు కలిసినారు. కార్యక్రమంలో గిరధావర్లుసోయం రఘు, జయకృష్ణ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య ,ఎల్లంపల్లి సతీష్, మద్దినేని వెంకటేశ్వర రావు, నెల్లూరు రమేష్ తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న వీరభద్ర నాయక్ సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని

మండలంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేసిన వీరభద్ర నాయక్ బదిలీపై ఖమ్మం కలెక్టరేట్కు వెళ్ళటంతో అతన్ని ఘనంగా సన్మానించారు .కార్యక్రమంలో గిరధావర్లు సోయం రఘు, జయ కృష్ణ ,రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,ఆలస్యం బసవయ్య ,ఎల్లంపల్లి సతీష్, మద్దినేని వెంకటేశ్వరరావు, నెల్లూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే సభను విజయవంతం చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ పట్టణంలోని ఈవిఎం ఫంక్షన్ హాల్లో ఉమ్మడి నిజామాబాద్ జహీరాబాద్ పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షబ్బీర్అలీ మాట్లాడుతూ.. జై బాపూ జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా గట్టిగా తీసుకువెళ్దామని రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. గాంధీ కుటుంబం, ఆర్ఎస్ఎస్ మోదీ కుటుంబం మధ్య జరుగుతున్న సమరంలో మాది అందరిని ఏకం చేసి ప్రేమను పంచె నినాదం అని అన్నారు. వారిది రెచ్చగొట్టి విడదీసి విద్వేషాన్ని పెంచే నినాదం అని చెప్పారు. మల్లికార్జున కార్గే సభను కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలన్నారు. బిజెపి అధికారంలో లేని ప్రాంతాన్ని చిన్న చూపు చూడడం దురదృష్టకరమన్నారు. తెలంగాణలో ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంటే ఈ పథకం మాదే అని బిజెపి చెప్తోందని, మరి బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు పంపిణీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలను పడగొట్టే ఆలోచన అభివృద్ధి చేయడంలో లేదన్నారు. చార్ సౌ పార్ అన్నారు, చేతికిల పడ్డారు, పొత్తులతో ప్రభుత్వం నడిపిస్తున్నారు, రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలు అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద రైతులకు ఖాతాలోజమ చేసి రైతులను ఆదుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయని, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 2 లక్షల రుణమాఫీ రైతు భరోస, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను సకాలంలో అందజేస్తున్నాం అని ఆయన వివరించారు. ఇవన్నీ కార్యక్రమాలు ప్రజల్లో తీసుకెళ్లి సంస్థగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, లక్ష్మీ కాంతారావు, మదన్ మోహన్ రావు, వెడమ బజ్జు, సంజయ్ రావు, బలమూరి వెంకట్, జీవన్ రెడ్డి, ఈరవత్రి అనిల్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇన్చార్జిలు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ యాదవ సంగం ఆధ్వర్యంలో బోనాలు...




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో రాధాకృష్ణ యాదవ సంగం ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసంతో ఇంటికో బోనం నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా డప్పు వాయిద్యాల నడుమ పట్టణంలోని మహాలక్ష్మి ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ.. గ్రామస్థులందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో చల్లగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడే సంజువు,గడ్డం శివ యాదవ్,కోడె శ్రీకాంత్, సింగం లక్ష్మణ్, కోడె లక్ష్మణ్,నక్క రాము,గడ్డం సాయిలు,నక్క రాము యాదవ్,నక్క జగదీష్,క్యాతం సాయిరెడ్డి,శ్రీను,సింగం భగత్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్‌లో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆరోగ్య రంగానికి సేవలందిస్తున్న వైద్యులను ఘనంగా సత్కరించారు. రెడ్ క్రాస్ కార్యకలాపాల్లో క్రియాశీలంగా పాలుపంచుకుంటూ, రక్తదాన శిబిరాలు, థాలసీమియా రోగుల చికిత్స, ఆరోగ్య శిబిరాల్లో సహకరించిన వైద్యులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బుస్స ఆంజనేయులు మాట్లాడుతూ డాక్టర్లు తమ వైద్య సేవలతో పాటు సమాజానికి నిస్వార్థంగా సేవలందించడంలో రెడ్ క్రాస్‌కు ఎంతో మద్దతుగా నిలుస్తున్నారన్నారు. వీరి సేవలను గుర్తించి సత్కరించడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన కార్యక్రమాలు, అత్యవసర సేవల సందర్భాల్లో నిరంతరం అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్‌తో భాగస్వామ్యంగా ఉన్న డాక్టర్లు డాక్టర్ టి. జీవన్ రావు, టి నాగేశ్వర్ రెడ్డి, జి. కౌలయ్య, రవీంద్రనాథ్ సూరి, విబూది రాజేష్, నీలి రాంచందర్, సవిత రాణి, బొగ్గుల రాజేష్, కొట్టూరు శ్రీశైలం, అశ్విన్ కుమార్ రెడ్డి, జమల్పూర్ రాజశేఖర్ లను ఘనంగా సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపే రవీందర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు, పోచయ్య, బొద్దుల రామకృష్ణ, బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# నల్లచెరువు సుందరికరణ పనులను పర్యవేక్షించిన బండి రమేష్...

## కార్యక్రమంలో పాల్గొన్న జీవిఆర్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పేద ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను ప్రభుత్వం తీసుకోదన్నారు. కూకట్ పల్లి లో ఉన్న నల్లచెరువులో కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఇటీవల సుందరీ కరణపనులను చేపట్టింది. ఇక్కడ జరుగుతున్న పనుల తీరును రమేష్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వాకింగ్



ట్రాక్ జాగింగ్ ట్రాక్ గ్రీనరీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇక్కడ ఉన్న నాయకులు చెరువులు నాళాలు ఎఫ్ టి ఎల్ ప్రాంతాలను దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. 33 ఎకరాలు ఉన్న ఈ చెరువు ప్రస్తుతం చాలా వరకు కబ్జాకు గురైంది అన్నారు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఉన్న చెరువునైనా కాపాడాలని ఉద్దేశంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎఫ్ టి ఎల్ పరిధిలో ఎవరికైనా నిజంగా డాక్యుమెంట్స్ ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. హైడ్రా కమిషనర్ గతంలో చెరువును పరిశీలించి కబ్జాకు గురైనట్లు ధ్రువీకరించారు. నియోజకవర్గ పరిధిలోని చెరువులను ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, గొట్టిముక్కల దేశాల్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు, గోవింద్ గౌడ్, సంజీవ రావు, వాసు, రమణ, అనిల్ కుమార్, బొట్టు రాజు, భాను, బచ్చలి రవి, బాబురావు తదితరులు పాల్గొన్నారు...

# ముత్తెన్నకు సన్మాన పత్రంతో సన్మానించిన కబడ్డీ కోచ్ ప్రశాంత్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా యువజన క్రీడల అధికారిగా పనిచేసిన జక్కుల ముత్తెన్న తాజాగా ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఆ శాఖ కబడి కోచ్ మీసాల ప్రశాంత్ సన్మాన పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. 34 సంవత్సరాలు జిల్లా యువజన, క్రీడలను సమన్వయం చేసుకొని పారదర్శకంగా వ్యవహరిస్తూ అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయడమే కాకుండా సిబ్బందితో చనువుగా వ్యవహరించడం వంటి ఎన్నో సుస్వభావాలు ఆయనలో ఉన్నాయని ప్రశాంత్ అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం అవసరమైన సందర్భాలలో తన అధికార అనుభవాన్ని తమకు అందించి సహకరించాలని కోరారు.

# అల్ఫోర్స్ హై స్కూల్ (సి.బి.ఎస్.ఈ) లో ఘనంగా బోనాల జాతర







వర్ధన్నపేట,జులై01,టైమ్స్ ఆఫ్ వార్త:

వర్ధన్నపేట ఆల్ఫోర్స్ హై స్కూల్ లో ఆషాఢం బోనాల పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రానికి ఒక గొప్ప ప్రతీక అని, మతసామరస్యానికి నాంది పలికేటువంటి విశిష్టమైన పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక అల్ఫోర్స్ హై స్కూల్ వర్ధన్నపేట (సీబీఎస్ఈ) లో వేడుకగా నిర్వహించిన బోనాల ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, ప్రాంగణంలో అందంగా అలంకరించిన అమ్మవారి విగ్రహం వద్ద జ్యోతిని వెలిగించి, ప్రత్యేక పూజలు చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆషాడ మాసంలో జరుపుకునే ఈ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల పాటు దేదీ ప్యమానంగా వేడుకగా కుటుంబ సభ్యులు ఆనందోత్సవాల మధ్య చాలా ఘనంగా జరుపుకు ంటారని గుర్తు చేశారు. ఈ పండుగ తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెచ్చే పండుగ అని ఈ పండుగ ద్వారా కుటుంబాలలో సుఖసంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు వెల్లి విరిస్తాయని అభిప్రాయపడ్డారు. మన రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో నెల రోజుల పాటు వేడుకగా జరిగే ఈ సంబరాలు ఆకాశమే హద్దుగా అన్నట్టుగా జరుపుకుంటారని తెలిపారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం ఈ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా ఆ అమ్మవారి ఆశీస్సులు విద్యాసంస్థల మీదనే కాకుండా విద్యార్థుల మీద వారి పరివారాల మీద ఎల్లప్పుడూ పుష్కలంగా ఉండాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుండడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి పలు అమ్మవారి నృత్యాలు, పోతురాజు వేషాలు చాలా ఆకర్షణంగా నిలిచాయి. ముఖ్యంగా విద్యార్థులు ప్రదేశించి నటువంటి గ్రామదేవతల వైభవం నృత్య ప్రదర్శన ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు వివిధ ఆకర్షణీయమైన సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి ప్రాంగణానికి వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి 150మంది బీఆర్ఎస్ కార్యకర్తల చేరిక...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ పట్టణ మాజీ కౌన్సిలర్,బీఆర్ఎస్ నాయకుడు హబీద్ అలీ నేతృత్వంలో సుమారు 150మంది బీఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎడపల్లి మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కొత్తగా చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు పార్టీలో చేరుతున్నారని అన్నారు. గతంలో ఉన్న కార్యకర్తలతో పాటు ప్రస్తుతం పార్టీలో చేరిన కార్యకర్తలు కూడా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని, అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయాలని ఆయన ఆకాంక్షించారు.పార్టీకి విధేయులుగా పనిచేయాలని నూతన సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,బోధన్ పట్టణ కౌన్సిలర్ శరత్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




భారతీయ జనతా పార్టీ వేద కన్వెన్షన్ లో నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నారపరాజు రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ధన్పాల్ సూర్యనారాయణ శాలువతో సత్కారించి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., రామచందర్ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకులని, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో అనుభవం కలిగిన నేతని అన్నారు. రామచందర్ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక సీట్లు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. ఆయన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశగా పార్టీ ముందుకు సాగుతుందనే విశ్వాసం ఉందని అన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను నూతన అధ్యక్షుడు విజయవంతంగా నెరవేరుస్తారని ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు ఆర్మూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ

## జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తో భేటీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. మంగళవారం ఆయన నిజామాబాద్ నగరానికి విచ్చేసిన సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో పాటు ఇతర జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాలో మైనారిటీ వర్గాల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మైనారిటీల కోసం ఉద్దేశించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గరించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఛైర్మన్ తారిఖ్ అన్సారీ అధికారులకు సూచించారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న తోడ్పాటును అర్హులైన మైనార్టీ మహిళలు వినియోగించుకునేలా చొరవ చూపాలని కోరారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లభించేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ను కోరారు. మైనారిటీలపై దాడులు జరిగిన సందర్భాలలో పోలీస్ అధికారులు సత్వరమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా ప్రాంతాల్లో ముస్లిం స్మశాన వాటికలకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని, మైనార్టీలు నివసిస్తున్న ప్రాంతాలలో తగు సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మైనార్టీ విద్యా సంస్థలలో సదుపాయాలు మెరుగుపరుస్తూ, నాణ్యమైన విద్యా బోధన జరిగేలా చూడాలన్నారు. మైనార్టీలు వివక్షకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలయ్యేలా పర్యవేక్షణ జరుపుతున్నామని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం మైనారిటీ వర్గాల నుంచి కమిషన్ చైర్మన్ వివిధ సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ భేటీలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రాణదాతలు..

## ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హరికృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్య విభాగం

దేవుడు జన్మనిస్తే.. పునర్జన్మ నిచ్చేది మాత్రం వైద్యులే... అందుకే వైద్యులను దేవుళ్ళతో సమానంగా పూజిస్తారని వైద్యులు ప్రాణదాతలని ప్రముఖ పిల్లల ప్రత్యేక వైద్య నిపు ణులు డాక్టర్ జి. హరికృష్ణ అన్నారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, సమాజంలో వైద్యుల పాత్ర చాలా కీలక మైందని అన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా తోటి వైద్యు లందరికీ డాక్టర్స్ డే శు భాకాంక్షలు తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగి ప్రాణాలను కాపా డడంలో వైద్యులు ఎంతో శ్రమిస్తారని, వైద్యులు రోగులకు మంచి చేయాలనే చూస్తారని అన్నారు. అన్నిసార్లు ప్రాణాలు కాపాడడం ఎవరివల్లా కాదని, వైద్యులపై ప్రజల్లో నమ్మకం పెరగాలని కోరుతూ జిల్లా ప్రజలందరికీ ఆయన జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .

# ఎన్సిసి శిక్షణ శిబిరంలో 108 పై అవగాహన





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ 12వ బెటాలియన్ ఆధ్వర్యంలో సీటీసీ జానకంపేట్ ఎన్సిసి వార్షిక శిక్షణా శిబిరంలో భాగంగా 108 అత్యవసర సేవ ప్రదర్శన అవగాహన కల్పించారు. జూన్ 27 త నుంచి జులై 6వ తారీకు వరకు వార్షిక శిక్షణ శిబిరం II నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా మంగళవారం 108 అత్యవసర సేవ గురించి ఎన్సిసి కాడేట్స్కు అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు 108 ఏ విధంగా స్పందిస్తారు, క్షతగాత్రులను హాస్పిటల్ తీసుకెళ్లే అంతవరకు ఏ విధమైన ప్రథమ చికిత్స చేయడం జరుగుతుంది మొదలగు అత్యవసర సేవ గురించి 108 ప్రాజెక్ట్ మేనేజర్ రామలింగేశ్వర్, సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో 12వ బెటాలియన్ క్యాడట్స్, అధికారులు, పి ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వైద్యులదినోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



డాక్టర్స్ డే సందర్భంగా కూకట్ పల్లి రాందేవ్ రావు హాస్పిటల్ లో నిర్వహిస్తున్న డాక్టర్స్ డే సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పిఎల్ ప్రసాద్, నరేంద్ర తో కలిసి మర్యాదపూర్వంగా రాందేవ్ ఆసుపత్రి సి ఇ ఓ డాక్టర్ యోబు నీ కలిసి శాలువతో సత్కరించి పూల మొక్కను అందించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటుడాక్టర్ రమాదేవి, డాక్టర్ కల్పన, తదితరులు పాల్గొన్నారు...

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## నేతన్నల రుణాలను సంపూర్ణంగా మాఫీ చేయాలి

**చేనేత ఐక్యవేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని వారి రుణాలను ఎలాంటి షరతులు లేకుండా పూర్తిగా మాఫీ చేయాలని చేనేత ఐక్యవేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల చేనేత శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఒక లక్ష రూపాయల వరకు మాత్రమే రుణమాఫీ చేయనున్నట్లు తెలిపిన తీర్మానం నేతన్నల పట్ల అన్యాయంగా ఉందని అశోక్ పేర్కొన్నారు. కార్మికులు అప్పుల భారంతో బతుకుదెరువు సాగిస్తున్న పరిస్థితుల్లో ఈ నిర్ణయం సరియైనది కాదని తెలిపారు. ప్రభుత్వం రుణమాఫీపై ఎలాంటి పరిమితులు లేకుండా అన్ని రకాల రుణాలను సహకార సంఘాల రుణాలతో సహా పూర్తిగా మాఫీ చేసి, తిరిగి రుణ సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేనేత రుణమాఫీ హామీ పైన రాష్ట్ర ప్రభుత్వం తీ రకాసు పెడుతున్నదని, అసలుకు మాత్రమే మాఫీ చేసి మిత్తికి మంగళం పాడేందుకు సిద్ధమైందని, నేతన్నల రుణమాఫీపై జరుగుతున్న ప్రభుత్వ కసరత్తులో ఈ విషయం బయటపడిందని, లక్షలోపు రుణం తీసుకున్న చేనేత కార్మికులకు పూర్తి మాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపితే రుణంలో అసలు మాత్రమే మాఫీ చేయడానికి చర్యలు చేపట్టినట్టు తెలుస్తున్నదని, వడ్డీని రుణ గ్రహీత తిరిగి బ్యాంకులకు చెల్లిస్తేనే రుణం పొందిన అసలు సొమ్ము మాఫీ జరుగుతుందని అధికారులు తేల్చి చెబుతున్నారని, ఆ విషయమై బ్యాంకులకు ఆదేశాలు జారీ చేశారని డాక్టర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద చేనేత కార్మికులు 6600 మంది ఉన్నారని, మొత్తంగా చూస్తే సుమారు 33 కోట్ల రూపాయలు మాత్రమే చేనేత రుణమాఫీ కోసం అవసరం అవుతాయని, అసలు, మిత్తి మొత్తం కలిపి రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతేగాక గత పదేళ్లలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరగకపోవడం మరియు ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికలు వాయిదా వేయడం వల్ల సహకార వ్యవస్థ నష్టపోయిందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు మరియు టెస్కోకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని కోరారు.

# వైద్య వృత్తి సమాజ సేవకు దోహదపడాలి

- అన్ని వర్గాల రోగుల సంరక్షణ..వైద్య పురోగతి..
- సమాజ శ్రేయస్సుకు డాక్టర్లు సహకార అందించడమే ధ్యేయం
- డాక్టర్స్ డే సందర్భంగా యువ డాక్టర్ సోహెల్‌కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి





తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు అందించాలన్న లక్ష్యంతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసిందని, తమ సెంటర్లకు నిత్యం వచ్చే రోగుల సంరక్షణ, వైద్య పురోగతి, సమాజ శ్రేయస్సుకు తాము కట్టుబడి కృషి చేయడంతో వారి విశ్వాసాన్ని పొందగలుగడమే ముఖ్య మని రంగనాయకుల్లగుట్ట యుపిహెచ్‌సి డాక్టర్ సోహెల్ తెలిపారు. దేశంలో అత్యంత ప్రజాధారణ పొందిన వైద్యులలో ఒకరైన భిధాన్ చంద్ర రాయ్ జన్మదినం సందర్భంగా జులై 1 న దేశవ్యాప్తంగా డాక్టర్స్ డేను నిర్వహించుకుంటామన్నారు. అదేవిధంగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ రోజుల్లో డాక్టర్స్ డే ను నిర్వహించుకుంటారని ఆయన తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు వైద్యులు వైద్య సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని, బాధ్యతాయుతంగా నిర్వహించడానికే "డాక్టర్స్ డే " గుర్తు చేస్తుందని డాక్టర్ సాహెల్ వివరించారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో కలిగి ఉన్న పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా ఉచిత సేవలు అందిస్తూ, వారి వ్యాధి భారాన్ని తగ్గించడంలో, వారి ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ ఆలోచనల కనుగుణంగా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ డాక్టర్లైన తాము ముందు ఉంటామని తెలిపారు. తక్కువ సేవలు పొందే ప్రాంతాలలోనీ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వైద్య వృత్తికి తృప్తినిచ్చిన వాళ్ళమౌవుతామని తెలిపారు. ముఖ్యంగా వైద్యులు కొన్ని పరిస్థి తులలో జీవితం మరియు మరణం మధ్య వ్యత్యాసాన్ని అత్యవసర పరిస్థితులలో వైద్య చికిత్స అందించి, తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో బాధపడుతున్న వారిని సకాలంలో చికిత్సలు అందించి దానికి డాక్టర్ సహాయం అవసరమని, సమయానుకూలంగా డాక్టర్ వైద్య సేవల నుంచి వారి ప్రాణాలను కాపాడగలుగుతామని ఆయన అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా మనుషుల ఆరోగ్య స్థితి గతుల్లో వస్తున్న ఇమ్యూనిటి మార్పులకు అనుగుణంగా చికిత్స కోసం వచ్చే రోగి ఆరోగ్యం, భావోద్వేగం, మానసిక అంశాలను డాక్టర్ పరిగణలో తీసుకోవడమే గాక వారి కుటుంబ ఆర్థిక స్థితిగతు లను అంచనా వేసి మానసికంగా రోగికి ధైర్యం కల్పిస్తూ వైద్య సేవలను అందించి వారికి ఆరోగ్యవంతులుగా చేసినప్పుడే డాక్టర్లు ప్రభుత్వం అందించే వైద్య సేవలకు గుర్తింపు తేగలుగుతారని డాక్టర్ సోహెల్ వివరించారు. అంతేగాక ఈ రోజులలో వైద్యం కోసం వచ్చే రోగి గొప్పతనం కాపాడు తూ రోగి స్వయం ప్రతిపత్తిని గౌరవిస్తూ వారి ఆరోగ్య ప్రయోజనాలు కాపాడటమే ధ్యేయంగా వారికి వైద్యం అందించి వారిని ఆరోగ్యవంతులుగా చేసినప్పుడే రోగులు తమలాంటి యువ డాక్టర్లు అందించే వైద్యం పట్ల నమ్మకం, విశ్వాసాన్ని పొంద గలుగుతారన్నారు. అంతేగాక ప్రభుత్వ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేసే డాక్టర్లు ప్రాథమికంగా అన్ని రకాల వ్యాధులను, వాటి లక్షణాలను గ్రహించి వైద్య జ్ఞానంతో వైద్య సేవలు అందించడమే తమలాంటి డాక్టర్ల లక్ష్యమని ఆయన అన్నారు. తమరు సెంటర్ వైద్య బృందం అందించే సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సోహెల్‌కు శాలువాతో కప్పి అభినందించారు.



యువ డాక్టర్ సోహెల్

## మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్త దాన శిబిరం

**విద్యార్థుల కు సామాజిక స్పృహను కల్పించడంకోసం రక్తదాన శిబిరం..**

**ప్రిన్సిపాల్ ఎస్ ఎం వలి .**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జాతీయ 77 వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీర్ పేట్ లోని మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ఆవరణ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమిరెడ్డి పాల్గొని కళాశాల నిర్వాహకులను అభినందించారు. 77వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవం పురస్కరించుకొని సీఏ చదువుతున్న విద్యార్థులకు సామాజిక సృహ కల్పించడం హర్షనీయమన్నారు. కళాశాల జోనల్ అడ్మిన్ ప్రిన్సిపల్ ఎస్ ఎం వలి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పించేందుకు మాస్టర్ మైండ్స్ కృషి చేస్తుందన్నారు. సామాజిక స్పృహను కల్పించడంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా కార్యక్రమం లో పాల్గొనడం సంతోషంగా ఉ ందన్నారు. మాస్టర్ మైండ్స్ అమీర్ పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ అశోక్, రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్లు ఆయుబ్ ఖాన్, రమేష్, శ్రీనివాసరావు, జితేందర్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ నేతృత్వము లో, మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ నాయకులు దాదె వెంకట్ పటేల్, బాలరాజు పటేల్, సాయి పటేల్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలోమున్నూరుకాపులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని,అన్నదాతలుగా,గతంలో గ్రామాధికారులుగా (పోలీస్ పటేల్,మాలి పటేల్) విశేష సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.తెలంగాణలోని చాలా జిల్లాలలో పటేల్ గా పిలువబడుతున్న మున్నూరుకాపులను ప్రభుత్వం గెజిట్ ద్వారా అధికారికంగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయించాల్సిందిగా ఎంపీ వద్దిరాజును కోరుతూ వినతిపత్రం సమర్పించారు.



## సమాజానికి సేవ చేయడంలో రాందేవ్ రావ్ ఆసుపత్రి ముందుంటుంది...

**వైద్యులందరికి వైద్యుల దినోత్సవ శభాకాంక్షలు.. ఆసుపత్రి సిఇఓ యోబు**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి





తల్లి దండ్రులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారు.వైద్యులు తమ ప్రాణం పోతుందని తెలిసి కూడా తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా రోగుల కొరకు తమ ప్రాణాలను ఫనంగా పెట్టి వైద్యం చేస్తారు అందుకే వైద్యణ్ణి వైద్యోనారాయాణో హరి అంటారు.వైద్యం ఒక వృత్తి గా కాకుండా ప్రాణాలను కాపాడే ఒక మహొన్నత శక్తి గా వైద్యాన్ని అభివర్ణింస్తుంటారు ఇలాంటి 115 మంది డాక్టర్లు రాందేవ్ రావు ఆసుపత్రి నందు పనిచేస్తున్న వైద్యులందరికి వైద్యుల దినోత్సవ శభాకాంక్షలు.ఈ 2025 సంవత్సరం నినాదం బెహిండ్ థ మాస్క్ హూ హీల్స్ థ హెలర్స్? అనే నినాదం తో వైద్యులందర్నీ ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమనికి అదనపు ఆకర్షణ గా ప్రముఖ రేఖి తెరేపిస్ట్ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ వన్నె తీసుకొని వచ్చారు.ఈ కార్యక్రమం లో రాందేవ్రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ , ప్రముఖ స్త్రీ నిపుణురాలు చాయాదేవి, ఇతర వైద్యులను సత్కరించడం జరిగింది.అందరికి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే, కుటుంభం, కుటుంంబం తో పాటు సమాజం, సమాజం తో పాటు ఊరు, ఊరు తో పాటు దేశం కూడా ఆరోగ్యం గా ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో సమాజానికి మరింత చేరువయ్యే సేవలను రాందేవ్ రావు ఆసుపత్రి ప్రారంభించినట్లు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి నుండి ప్రెసిడెంట్ లయన్ సుష్మ, సుజాత, సూర్యారాజు, పాల్గొన్నారు. ఆదరణ ఫౌండేషన్ తరుపున ఆరిగెల రఘునాథ్ బాబు, జగన్ ఎర్రవెల్లి, పెరి ప్రసాద్, తెల్ల హరికృష్ణ, నరేంద్, పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రక్తదాన అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు

**రక్తదానం చేయండి -నిండు ప్రాణాన్ని కాపాడండి...కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




కూకట్ పల్లి లోని గీతాంజలి స్కూల్ వారి ఆధ్వర్యంలో చిన్నారులచే నిర్వహించిన రక్తదాన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలును కాపాడటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది అని... ప్రతి ఒక్కరు కూడా రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని అలాగే చిన్ననాటి నుంచి విద్యార్థులకు రక్తదానంపై అవగాహన పెంచుతున్న గీతాంజలి స్కూల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు..

## వైద్యులకు శుభాకాంక్షలు తెలిపి మొక్కలు బహుకరించిన హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ ప్రభుత్వ హాస్పిటల్.డాక్టర్ జగదేశ్వర్.డాక్టర్ టి.కుమారస్వామి జనరల్ పిజిషన్ లకు డాక్టర్స్ డే సందర్భంగా హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న శుభాకాంక్షలు తెలిపి వారికి మొక్కలు బహుకరించారు. ఈ సంధర్భంగా వెంకన్న మాట్లాడుతూ దేవుడు తరువాతా మారో దేవుడిగా డాక్టర్ లను ఎక్కువగా నమ్ముతారని మనుషులను బ్రతికించడంలో డాక్టర్స్ పాత్ర వెలకట్టలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కుటుంబ సభ్యులు.ఆశన్న.కిరణ్. ఉస్మాన్. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జైలు అధికారి సస్పెండ్..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ శివారులోని ఫ్లోస్ పెట్రోల్ పంపు లో పని చేస్తున్న ఖైదీ పరారు అయిన సంఘట నలో ఓ జైలు అధికారిని ఉన్నతా ధికారులు సస్పెండ్ చేశారు.బోధన్ పట్టణ శివారులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు నిర్వహిస్తు న్నారు. జైలు శిక్ష పడ్డ ఖైదీలకు సత్ప్రవర్తనలో భాగంగా పెట్రోల్ పంపులో పని చేయిస్తారు. ఇందులో భాగంగా జీవిత ఖైదు అనుభవిస్తున్న జీవన్ అనే ఖైదీ సత్ ప్రవర్తన కోసం పోలీస్ పెట్రోల్ పంపులో పనిచేయి స్తున్నారు. అదివారం పెట్రోల్ పంపులో ఉన్న సొమ్ముతో జీవన్ పరా రయ్యాడు.ఇందుకోసం విచారణకు వచ్చిన జైళ్ల శాఖ డిఐజి విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బహుదూర్ సింగ్ అనే అధికారిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తుంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
02-07-2025


# భువనగిరిలో అభివృద్ధి పనులపై నిశితంగా సమీక్ష

- భువనగిరిలో అభివృధి పనులను అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం
- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయం, ఆర్ అండ్ ఆర్ పనుల పరిశీలన






టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సుదీర్ఘకాలంగా నిర్వహించబడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు జిల్లా కలెక్టర్ వీరారెడ్డి భువనగిరి ఆర్డిఓ, కృష్ణారెడ్డి లతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళవారం నిశితంగా అధికారులతో పరిశీలించారు. కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వ నిధులతో నిర్మించిన మార్కెట్ యార్డ్ సముదాయాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతోపాటు ఇతర జిల్లా అధికారులు రాజకీయ నాయకులు పరిశీలించారు. ముందుగా భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్మించబడ్డ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయంలో నిర్మించాల్సిన సి సి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కులం అనిల్ కుమార్ రెడ్డి కొబ్బరికాయలు కొట్టి, నూతనంగా వేయాల్సిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సదుపాయాలతో పాటు, సిసి రోడ్లు వేసేందుకు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం బస్వాపురం డ్యాం నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు కేటాయించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలలో భాగంగా కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గత సంవత్సరకాలం నుండి నత్త నడకన నిర్వహించబడుతున్నయని రైతుల ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు ఇతర అధికారులతో వాపోయారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు జిల్లా కలెక్టర్ వీరారెడ్డి, భువనగిరి ఆర్ డి ఓ కృష్ణారెడ్డి, ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, భలే జహంగీర్, ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు నిశితంగా పరిశీలించారు. బస్వాపురం భూ నిర్వాసితులకకోసం కేటాయించిన ఆర్ అండ్ ఆర్ చేపట్టిన అభివృద్ధి పనులను కూడా పరిశీలించారు. వీరి వెంట భువనగిరి పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువనాయకులు, తదితర నాయకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట సర్కిల్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సీనియర్ అసిస్టెంట్ సునీత..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలోని, మూసాపేట సర్కిల్‌లో ఓ మహిళా ప్రభుత్వ అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన ఘటన కలకలం రేపుతోంది. ఆస్తి మ్యుటేషన్ పత్రాల ఇచ్చేందుకు ఓ వ్యక్తిని వేధించిన సీనియర్ అసిస్టెంట్ ను ఏసీబీ అధికారులు మంగళవారం మధ్యాహ్నం ముట్టడి జరిపి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే, జీహెచ్ఎంసీకి చెందిన సీనియర్ అసిస్టెంట్ సునీత, ఆస్తి పన్ను విభాగంలో విధులు నిర్వహిస్తోంది. బాధితుడు తన ఆస్తికి సంబంధించిన మ్యుటేషన్ పనిలో సహకరించాలని ఆమెను సంప్రదించగా, కావలసిన పత్రాలు కోసం ఆమె రూ.80,000 లంచం డిమాండ్ చేసినట్టు సమాచారం. బాధితుడు ఆమెను పదేపదే అభ్యర్థించినా, కనీసం రూ.30,000 ఇవ్వాల్సిందేనని ఆమె మొండిగా వ్యవహరించారని దీనితో తప్పనిసరై ఏసీబీ అధికారులను సంప్రదించిన్నట్లు బాధితుడు వివరించారు. ఈ నేపథ్యంలో, ఆ అధికారి ఆర్థిక వేధింపులకు తట్టుకోలేని బాధితుడు అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించాడు. ముందస్తు ప్రణాళిక మేరకు ఏసీబీ అధికారులు సునీతకు లంచం అందజేస్తుండగా పట్టుకునేందుకు ఉంచిన దాడిలో ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి రూ.30,000 నగదు బాధితుడి ఫైలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై స్పందించిన ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ %-% "పూర్తి ఆధారాలతో సునీతను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగుతున్నది. ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకుంటే తగిన శిక్ష తప్పదని" హెచ్చరించారు. ఈ సంఘటన కూకట్‌పల్లి జోన్‌లో ఉన్న అధికారులు, ప్రజల మధ్య తీవ్ర చర్చలకు దారి తీసింది. ప్రభుత్వ విభాగాల్లో పారదర్శకత కోసం ఇలాంటి చర్యలు అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు...

# కేసీఆర్ నిర్ణయాలే తెలంగాణకు మరణశాసనం

(మొదటి పేజీ తరువాయి)..



రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారానికి కిషన్‌రెడ్డి ఎందుకు ప్రయత్నించడం లేదని నిలదీశారు. కేసీఆర్ కోసమే కిషన్‌రెడ్డి పనిచేస్తున్నారనీ, ఆయన మాట్లాడే ప్రతిమాట కేసీఆర్ దగ్గర నుంచే వస్తున్నదని ఆరోపించారు. నీటి పంపకాల గురించి చర్చించేందుకు మేము వస్తున్నామంటే ఆయన ముందు వెళ్లి కేంద్ర మంత్రిని కలుస్తున్నారనీ, కిషన్‌రెడ్డి తీరు అనుమానాలకు తావు ఇస్తున్నదని అన్నారు. కేంద్ర మంత్రులను కలిసేందుకు కిషన్‌రెడ్డి మాతో కలిసి ఎందుకు రావడం లేదనీ, మాకంటే ముందే వెళ్లి రహస్యంగా వెళ్లి చర్చించాల్సిన అవసరమేంటి అని ప్రశ్నించారు. గోదావరి వరద జలాలను తరలిస్తే తెలంగాణకు ఇబ్బందేంటని ఏపీ వాదిస్తున్నదనీ, మరీ నికర జలాల్లో మా వాటాపై ఏపీ ఎందుకు అభ్యంతరం చెబుతున్నదని సీఎం అడిగారు. మూ డో పంట కోసమే ఏపీ ప్రయత్నిస్తున్నదనీ, ఇక్కడ మాకు మొదటి పంటకే నీళ్లు లేవని అన్నారు. మా నీటి వాటాలపై ఏపీ కూడా సహకరించాలని కోరా రు. కేసీఆర్ హయాంలో జరిగిన చర్చల మేరకే చంద్రబాబు ప్రాజెక్టు కడుతున్నారని గుర్తు చేశారు. నికర జలాల్లో 968 టీఎంసీలు, ప్రాజెక్టులకు అనుమతుల కోసమే మా ప్రయత్నమని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల మధ్య నికర జలాలు, మిగులు, వరద జలాల లెక్కలు తేల్చాలని కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పారు. అన్నీ లెక్కలు తేలాకే వరద జలాల గురించి మాట్లాడాలని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ తక్షణ సాయం రూ.లక్ష..

(మొదటి పేజీ తరువాయి)..

పరిశ్రమల యజమానులు కూడా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు కూడా తనిఖీలు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన, గాయపడిన వారి పిల్లలకు గురుకులాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో తక్షణసాయం కింద ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు లక్ష రూపాయలను కలెక్టర్ ఆధ్వర్యంలో అందించారు. పాశమైలారం ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సమోటోగా తీసుకుంది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో ఈ నెల 30వ తేదీలోగా నివేదిక సమర్పించాలని, సంగారెడ్డి జిల్లా కలెక్టర్, లేబర్ కమిషనర్, ఫైర్ డిజి, సంగారెడ్డి ఎస్పీకి ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా, ఈ ఘటనపై న్యాయవాది కుమారస్వామి హెచ్ఆర్‌సికి ఫిర్యాదు చేశారు. పాత యంత్రాలు వాడకం, అధికారులు తనిఖీ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం సంభవించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, సిగాచి కెమికెల్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఎన్‌హెచ్‌ర్‌సికి ఫిర్యాదు

పాశమైలారం ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు న్యాయవాది ఇమ్మనేని రామారావు ఫిర్యాదు చేశారు. సిగాచి పరిశ్రమ డైరెక్టర్ల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు, గాయపడ్డ వారికి రూ. 10 లక్షల నష్ట పరిహారం ఇప్పించాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పాటుగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా పరమైన తనిఖీలు నిర్వహించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు.



# రాష్ట్రంలలో బిజెపిని అధికారంలలోకి తేస్తాం..



(మొదటి పేజీ తరువాయి)..

ఎంతోమంది కార్యకర్తలు, నేతల త్యాగాలతో బిజెపి ఈ స్థాయిలో ఉందని అన్నారు. ప్రధాని మోడీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామని పేర్కొన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బిజెపి కొనసాగుతోందని, అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడి బాధ్యతలు చేపట్టడం గర్వంగా భావిస్తున్నానని అన్నారు. కొత్త పాత అంటూ కొందరు మాట్లాడుతున్నారని, అయితే కొత్తా పాతా అనే తేడా ఏమీ లేదని, పాత నీటిలో కొత్త నీరు కలిస్తేనే బాగుంటుందని చెబుతూ ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ అనే కుటుంబంలో సభ్యులవుతారని పేర్కొన్నారు. యువత, మహిళలు భాజపాలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య, వికసిత్ తెలంగాణకు బిజెపి అధికారంలోకి రావాలని ప్రజలు పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీపై రామచంద్రరావు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్శిటీ నడుపుతోందని ఆరోపించారు. భాజపా నేతలను సొంత సోషల్ మీడియా ద్వారా ట్రోల్ చేస్తున్నారని ఆరోపించారు. అటువంటి వారిని క్షమించేది లేదని తాను క్రిమినల్ లాయర్‌నని చెబుతూ అటువంటి వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను మనం సమర్థంగా తిప్పికొట్టాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. రామచంద్రరావును కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు డికె అరుణ, ఈటల రాజేందర్, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాల అధ్యక్షులు ఘనంగా సత్కరించారు.

## హాజరు కాని ధర్మపురి అర్వింద్

కాగా ఈ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ హాజరు కాలేదు. ఆయన వ్యక్తిగత పనుల ఒత్తిడి కారణగా హాజరు కావడం లేదని సమాచారం అందించినట్లు తెలుస్తోంది. అయితే బిజెపి అధ్యక్ష స్థానానికి పోటీపడిన వారిలో ధర్మపురి అర్వింద్ ఒకరు. ఆయనకు ఈ పదవి దక్కలేదనే ఆవేదనతో అలిగి కొత్త అధ్యక్ష ఎన్నిక కార్యక్రమానికి హాజరు కాలేదని ప్రచారం జరుగుతోంది. మరో ఎంపి రఘునందన్‌రావు కూడా బిజెపి అధ్యక్ష పదవిని ఆశించారు. అయితే ఆయన మోకాలికి చికిత్స చేయించుకుని హాస్పిటల్‌లో ఉన్న కారణంగా ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు.

## కర్ణాటక, తెలంగాణలో ఏటీఎం సర్కార్లు: శోభాకరండ్లాజే

కర్ణాటక, తెలంగాణలో ఏటీఎం సర్కార్లు పని చేస్తున్నాయని పార్టీ కేంద్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కేంద్రమంత్రి శోభాకరండ్లాజే విమర్శించారు. తెలంగాణ అధ్యక్ష పదవి ఎన్నిక ఏకగ్రీవం కావడం సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నర కాలంలోనే అవినీతి, అసమర్థత ప్రభుత్వంగా విమర్శలు మూటగట్టుకుందని పేర్కొన్నారు. తెలంగాణలో ఇప్పుడు అంతా బాజపా వైపు చూస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వఅందిస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయి వరకు ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని పార్టీ నేతలకు సూచించారు.

## కార్యకర్తలే పార్టీకి నిజమైన నాయకులు: కిషన్‌రెడ్డి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరు ఉన్నా అసలు సిసలైన కార్యకర్తలే నాయకులని కేంద్ర మంత్రి, బిజెపి మాజీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అధ్యక్ష స్థానంలో ఎవరు ఉన్నా మనందరం ఐక్యంగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో పదేళు పాలన చేసిన బిఆర్‌ఎస్, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు అవినీతి పార్టీలేనని ప్రకటించారు. అప్పులు లెక్కలేనంత చేసి మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని బిఆర్‌ఎస్ అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నోటికొచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. కొత్త అధ్యక్షుడు రామచందర్రావు నాయకత్వంలో అందరూ కలిసి పనిచేయాలని బాజపా అధికారంలోకి రావడమే లక్ష్యమని అన్నారు.

## రామచంద్రరావు ఓ మిస్సైల్: బండి సంజయ్

బిజెపి రాష్ట్ర కొత్త రథసారథి రామచంద్రరావు ఓ మిస్సైల్ వంటి వాడని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొనియాడారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, ఏబీవీపీ నాయకుడిగా, బీజేపీలో కిందిస్థాయి నుండి అనేక బాధ్యతలు నిర్వర్తించిన నాయకుడు రామచంద్రరావు కష్టపడి కమిట్‌మెంట్ తో పనిచేసే నాయకుడని అన్నారు. సోషల్ మీడియాలో కావాలనే రామచంద్రరావుపై ట్రోల్ చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో మోడీ సహా మా అందరిపైనా ఇలాగే ట్రోల్ చేశారని, అటువంటి వాళ్లు కాలగర్భంలో కలిసిపోయారని అన్నారు. కాషాయ జెండా కోసం త్యాగాలు చేసిన నాయకులు ఎంత మంది ఉన్నారో చెప్పాలన్న బండి సంజయ్ నక్సలైట్లు పోస్టర్లు వేస్తే భయపడి పారిపోతున్న ఆ రోజుల్లో ఎదురొడ్డి పోరాడిన నాయకుడు రామచంద్రరావు అని గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలోనే కాషాయ జెండాను రెపరెపలాడించి అధికారం కోసం పోరాడిన నాయకుడని అన్నారు. ఆయన అధ్యక్ష పదవికి ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు.

# భారత్ కు సవాల్

## ఆత్మవిశ్వాసంతో ఇంగ్లండ్, నేటి నుంచి రెండో టెస్టు

బర్మింగ్‌హామ్: ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే రెండో టెస్టు మ్యాచ్ టీమిం డియాకు సవాల్‌గా మారింది. తొలి టెస్టులో ఓటమి పాలైన భారత్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఇక ఇంగ్లండ్ లీడ్స్ మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించి జోరు మీదుంది. ఈ మ్యాచ్‌కు సమరోత్సాహంతో సిద్ధమైంది. రెండో టెస్టులోనూ గెలిచి భారత్‌పై మరింత ఒత్తిడి తేవాలని భావిస్తోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఆతిథ్య టీమ్ సమతూకంగా కనిపిస్తోంది. ఓపెనర్లు జాక్ క్రాలీ, బెన్ డకెట్‌లు ఫామ్‌లో ఉన్నారు. తొలి టెస్టు విజయంలో డకెట్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈసారి కూడా అతనిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. క్రాలీ కూడా సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు. ఓలి పోప్ కూడా తొలి టెస్టులో సెంచరీతో అదరగొట్టాడు. ఈసారి కూడా మెరుపులు మెరిపించాలనే లక్షంతో ఉన్నాడు. జో రూట్, కెప్టెన్ బెన్ స్టోక్స్, వికెట్ కీపర్ జేమీ స్మిత్ తదితరులతో ఇంగ్లండ్ బ్యాటింగ్ చాలా పటిష్టంగా ఉంది. బౌలింగ్‌లోనూ ఇంగ్గీష్ టీమ్ పటిష్టంగానే కనిపిస్తోంది. దీంతో ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.

తీవ్ర ఒత్తిడిలో.. : ఇక టీమిండియాపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. తొలి మ్యాచ్‌లో గెలిచే స్థితిలో ఉండి కూడా ఓటమి పాలు కావడంతో జట్టు ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నది. ఇలాంటి స్థితి లో ఇంగ్లండ్‌ను ఓడించడం అనుకున్నంత తేలికకాదనే చెప్పాలి. ఓపెనర్లు కెఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్‌లు శుభారంభం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీరిద్దరూ తొలి టెస్టులో సెంచరీలో రాణించిన సంగతి తెలిసిందే. ఈసారి కూడా వీరిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. ఇక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టుకు కీ లకంగా మారాడు. జట్టును ముందుండి నడిపించాల్సిన బాధ్యత అతనిపై నెల కొంది. వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ కూడా మరోసారి మెరుపులు మెరిపించక తప్పదు. తొలి టెస్టులో రిషబ్ రెండు ఇన్నింగ్స్‌లలో కూడా సెంచరీలతో ఆకట్టుకున్నాడు. ఈసారి కూడా జట్టుకు కీలకంగా మారాడు. మరోవైపు తొలి టెస్టులో విఫలమైన కరుణ్ నాయర్, సాయి సుదర్శన్‌లు సత్తా చాటాల్సిన అవసరం ఉంది. సీనియర్ బౌలర్ జస్‌ప్రిత్ బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడతాడా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్న బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడడం సందేహంగానే ఉంది. ఇదే జరిగితే టీమిండియా బౌలింగ్ మరింత బలహీనంగా మారే ప్రమా దం ఉంది. ఇక ఈ మ్యాచ్‌లో గెలవాలంటే భారత్ సమష్టిగా రాణించక తప్పదు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999